teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్


నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 17 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 19 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ఓయు పరిధిలో బీ ఫార్మసీ పరీక్షా తేదీల ఖరారు

హైదరాబాద్, జూన్ 18 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీ ఫార్మసీ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీ (పీసీఐ) ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, ఏడు, ఎనిమిదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 8వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.


02

## తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ

బనకచర్ల ప్రాజెక్టుపై అన్ని పార్టీలతో చర్చలు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన



సాగునీటి ప్రాజెక్టులపై

## రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు

02



# ఈ నెల 22 వరకు వానలే..వానలు

తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం

### కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ

### ఈ మేరకు వాతావరణశాఖ వెల్లడి

తెలంగాణలో ఈ నెల 22 వరకు వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని వెల్లడించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.


02

## మద్యం సేవించి స్కూల్ బస్సు నడిపిన డ్రైవర్లు

హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

వారిపై కేసులు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు



హైదరాబాద్, జూన్ 18 (తీన్మార్ న్యూస్): డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీసులు ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ వాహనదారులలో ముఖ్యంగా పాఠశాలల బస్సులు నడిపే డ్రైవర్లలో మార్పులు రావడం లేదు. యదేచ్ఛగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పిల్లల ప్రాణాలతో

మిగతా 2 లో



02

## వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం మరో తీపికబురు

నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు సువర్ణావకాశం

రూ.3 వేలతో ఏడాదిలో ఎక్కడైనా 200 ట్రిప్పుల ప్రయాణం



## ఫోన్‌లు సమర్పించడం వ్యక్తిగత గోప్యతకు భంగం

పాత ఫోన్‌లు తన దగ్గర అందుబాటులో లేవని స్పష్టం

ఫోన్‌లు సమర్పించడంపై ఏసీబీకి కేటీఆర్ లేఖ

హైదరాబాద్, జూన్ 18 (తీన్మార్ న్యూస్): ఫార్ములా- ఈ రేస్ కేసులో భాగంగా ఏసీబీ అధికారులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను 2021 నవంబర్ నుంచి 2023 డిసెంబర్ వరకు వాడిన మొబైల్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లను

మిగతా 2 లో

## గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, జూన్ 18 (తీన్మార్ న్యూస్): గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతం. ఈ విధానాన్ని నేను ఇష్టపడుతున్నానని అన్నారు. గూగుల్ లాగా, నా ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని కానీ మనం దీర్ఘకాలికంగా దృష్టి పెట్టి పని చేయాలన్నారు. బుధవారం హైదరాబాద్ లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ)ను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి

మిగతా 2 లో



## హైదరాబాద్ మెట్రో పనులకు కేంద్రం సహకార అంశంపై చర్చ

తెలంగాణ ప్రభుత్వం పంపించిన డీపీఆర్ అందింది : ఖట్టర్

తెలంగాణ బ్యూరో, జూన్ 18 (తీన్మార్ న్యూస్): కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో శ్రమ్ శక్తి భవన్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి

మిగతా 2 లో

మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించిన

## ఎమ్మెల్సీ కవిత

రిజర్వేషన్స్ తేలకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకోం


.. వివరాలు 2లో

## మిషన్ భగీరథ నీటి సరఫరాపై సర్కార్ కీలక నిర్ణయం

టోల్ ఫ్రీ నంబర్ లో మార్పులు

.. వివరాలు 2లో

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స

దేశవ్యాప్తంగా పథకం అమలుకు యోచన

న్యూ ఢిల్లీ, జూన్ 18 (తీన్మార్ న్యూస్): రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స కోసం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న పథకం అమలుపై రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి

మిగతా 2 లో




## తొలి మహిళా కండక్టర్లను సన్మానించిన టీజీఎస్ ఆర్టీసీ


02




ఇంజినీరింగ్ ప్రవేశాలపై

## ఈ నెల 21న అవగాహన కార్యక్రమం

.. వివరాలు 2లో

# ఈ నెల 22 వరకు వానలే..

**తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం**

**కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ**

**ఈ మేరకు వాతావరణశాఖ వెల్లడి**



తెలంగాణ బ్యూరో, జూన్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఈ నెల 22 వరకు వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని వెల్లడించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్క వర్షాలు పడేందుకు అవకాశం ఉందని పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. శుక్ర, శనివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది.

## బాల్యసాహిత్య పురస్కారాలను ప్రకటించిన కేంద్ర సాహిత్య అకాడమీ




తెలంగాణ బ్యూరో, జూన్ 18 (తీన్మార్ న్యూస్): కేంద్ర సాహిత్య అకాడమీ బుధవారం బాల్యసాహిత్య యువ సాహిత్య పురస్కారాలు 2025 ప్రకటించింది. మొత్తం 24 భాషల్లో బెస్ట్ రచనలను ఈ అవార్డులకు ఎంపిక చేసింది. తెలుగులో ప్రసాద్ సూరి రచించిన 'మైరావణ' నవలను యువ సాహిత్య పురస్కారానికి ఎంపిక చేయగా గంగిశెట్టి శివకుమార్ రచించిన 'కబుర్ల దేవత' పుస్తకానికి బాల సాహిత్య అవార్డు ప్రకటించింది. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ అధ్యక్షతన సమావేశమైన ఎగ్జిక్యూటివ్ బోర్డు పురస్కారాలకు ఎంపికైన పుస్తకాలను ప్రకటించింది. అయితే ఈ ఏడాది డోగ్రీ భాషకు సంబంధించిన యువ పురస్కారం ప్రకటించలేదు. 23 భాషల్లో పబ్లిష్ అయిన పుస్తకాలకు మాత్రమే ప్రకటించారు. ఈ విజేతలకు త్వరలో ఢిల్లీలో అవార్డుల ప్రదానోత్సవం ఉంటుంది. ఈ పురస్కారం కింద గ్రహీతకు జ్ఞాపికతోపాటు, రూ.50 వేల నగదుతో సత్కరిస్తారు. తెలుగు సాహిత్య యువ పురస్కారానికి ఎంపికైన ప్రసాద్ సూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వార్త నాకు చాలా సంతోషాన్ని కలిగించింది అన్నారు. తనను ప్రోత్సహించిన పెద్దలకు, సన్నిహితులకు, పబ్లిషర్స్ కి, జ్యూరీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ

హైదరాబాద్, జూన్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్టు పై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని ఈ ప్రాజెక్టు విషయంలో ఏపీ విభజన చట్టాన్ని కూడా ఉల్లంఘిస్తోంది. బనకచర్లపై ఏపీ కేంద్రానికి ప్రీ ఫీజబులిటీ రిపోర్టు ఇచ్చింది. ఏపీ రిపోర్టుపై స్పందించాలని కేంద్రం మమ్మల్ని అడిగింది. ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ప్రాథమికంగా అభ్యంతరాలు తెలుపుతూ కేంద్రానికి లేఖ రాశాం. పూర్తి స్థాయి నివేదికను కేంద్రానికి మేం సమర్పిస్తాం. సీఎం రేవంత్ రెడ్డి నేను నేడు (గురువారం) ఢిల్లీ వెళ్లి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ను కలిసి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై ఇవాళ రాష్ట్ర సచివాలయంలో అఖిలపక్ష ఎంపీలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్ర మంత్రులు దూరం. ఈ పీపీటీకి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా బీఆర్ఎస్ నుంచి ఎంపీ రవిచంద్ర, బీజేపీ నుంచి ఎంపీలు డీకే అరుణ, రఘునందన్ రావు, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ ఎంపీలు సురేష్ షట్కర్, రఘురాం రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రేణుకా చౌదరి, చాలమ కిరణ్ కుమార్ రెడ్డి, బలరామ్ నాయక్, మల్లు రవి, గడ్డం వంశీ కృష్ణ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం గోదావరి, కృష్ణ యాజమాన్య బోర్డులతో పాటు ఈ బేసిన పరివాహక ప్రాంతాలు కలిగిన రాష్ట్రాలకు పంపించింది. 15 రోజుల్లో మీ అభిప్రాయాలను చెప్పాలని కోరారని చెప్పారు. ఈ ప్రాజెక్టును అభ్యంతరం చెబుతూ ప్రాథమికంగా లిఖితపూర్వకంగా తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందన్నారు. ఈ బనకచర్ల ప్రాజెక్టు ప్రపోజల్ వల్ల విభజన చట్టం ఉల్లంఘించినట్లు అవుతున్నదన్నారు. ఈ ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకోవడమే తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తుందన్నారు.

**రోజుకు 3 టీఎంసీలు తరలించే ప్లాన్:**

బనకచర్ల రిజర్వాయర్ ప్రాకాశం జిల్లాలో పెన్నా బేసిన్ లో ఉంది. గోదావరి జలాలను పెన్నా బేసిన్ లోకి తరలించాలని ఏపీ భావిస్తోంది. పెన్నాలోకి గోదావరి జలాలు తరలించి రాయలసీమకు నీరు ఇచ్చే ప్రణాళికతో ఉంది. గోదావరి జలాలను కృష్ణా, పెన్నా బేసిన్ లోకి తరలిస్తున్నారు. గోదావరి-బనకచర్లను అనుసంధానించి 200 టీఎంసీలు వాడుకునేందుకు ఏపీ ప్రణాళికలు చేస్తోంది. రోజుకు మూడు టీఎంసీలు తరలించే 7.41 లక్షల ఎకరాలకు నీరు అందించే ప్రణాళికతో ఉన్నారు.

## మద్యం సేవించి స్కూల్ బస్సు నడిపిన డ్రైవర్లు



మొదటి పేజీ తరువాయి

చెలగాటమాడుతున్నారు. తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిలిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నప్పటికీ వారిలో మార్పు రావడం లేదు. మద్యం సేవించి పట్టుబడుండడం పరిస్థితికి అద్దం పడుతోంది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నగర వ్యాప్తంగా ప్రతిరోజు చేపడతామని, పట్టుబడితే జైలుశిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుందని పోలీసులు ముందు నుండి హెచ్చరిస్తున్నారు. రూ వేలల్లో జరిమానా లేదా ఆరు నెలల జైలుశిక్ష పడే అవకాశముందని స్కూల్ బస్సుల డ్రైవర్లకు వార్నింగ్ ఇస్తున్నా వారు పోలీసుల ఆదేశాలను పట్టించుకోవడం లేదు. తాగి వాహనం నడిపి డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో దొరికిపోతూనే ఉన్నారు .

**ట్రాఫిక్ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన డ్రైవర్లు**

బుధవారం రోజున పశ్చిమ, ఉత్తర జోన్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, బేగంపేట, ఎస్ఆర్ నగర్, మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, తిరుమల్ గిరి, మహంకాళి, గోపాలపురం ప్రాంతాలలోని 34 ప్రదేశాలలో స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపడంపై ట్రాఫిక్ 1 అదనపు డీసీపీ వేణుగోపాల్ రెడ్డి, వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ హరి ప్రసాద్, నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ ల అధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ సమయంలో పోలీసులు మొత్తం 324 స్కూల్ బస్సులను తనిఖీ చేయగా వాటిలో ఐదుగురు స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించారు. దీంతో ట్రాఫిక్ పోలీసులు వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ 1 డీసీపీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యాలు డబ్ల్యూపీ (సివిల్) 1309 ఆఫ్ 1985 ప్రకారం సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై పాఠశాల యాజమాన్యాలకు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. పాఠశాల పిల్లలను వారి నివాసం నుండి పాఠశాలకు, పాఠశాల నుండి ఇంటికి రవాణా చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

1. సంబంధిత అధికారం జారీ చేసిన వాహనానికి "ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్" అని తగిన అనుమతి ఉండాలి
2. అటువంటి పాఠశాల పిల్లలను తీసుకెళ్లే ప్రతి వాహనం వెనుక, ముందు భాగంలో "ఆన్ స్కూల్ డ్యూటీ" అని శాశ్వతంగా వ్రాయబడాలి.
3. వాహనం దాని అనుమతించబడిన సీటింగ్ సామర్థ్యానికి మించి పిల్లలను తీసుకెళ్లకూడదు. ఏ పిల్లవాడిని ఇతరుల ఒడిలో కూర్చోబెట్టడానికి అనుమతించకూడదు.
4. వాహనంలో ప్రథమ చికిత్స పెట్టె, తాగునీరు ఉండాలి.
5. అవసరం ఉన్న చోట సీటు బెల్టులను సరిగ్గా బిగించాలి.
6. పాఠశాల పేరు, టెలిఫోన్ నంబర్‌ను ప్రదర్శించాలి.
7. పాఠశాల పిల్లలను తీసుకెళ్లే ప్రతి వాహనాన్ని అటువంటి వర్గాల వాహనాలను నడపడంలో కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉండి గతంలో ట్రాఫిక్ నేరాలకు సంబంధించిన రికార్డులు లేని డ్రైవర్ ఉండాలి
8. పాఠశాల పిల్లలను తీసుకెళ్లినందుకు కాంట్రాక్ట్ క్యారేజ్‌పై కేసు నమోదు చేయబడినప్పుడల్లా, వాహన యజమాని స్థానిక పోలీస్ స్టేషన్,డిసిపి,ఎస్పీ, జిల్లా ట్రాఫిక్‌కు డ్రైవర్ పేరు, వాహనం యొక్క వివరాలను సూచిస్తూ సమాచారం ఇవ్వాలి.
9. పిల్లల సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి, అందించడానికి అటువంటి ప్రతి వాహనంలో ఒక అటెండెంట్ ఉండాలి. పిల్లలను సురక్షితంగా ఎక్కించడానికి, దిగడానికి తగిన సహాయం అందించాలి. పైన పేర్కొన్న అన్ని మార్గదర్శకాలు ట్రాఫిక్ నియమాలను పాఠశాల బస్సుల డ్రైవర్లు పాటిస్తున్నారని పాఠశాల యాజమాన్యం నిర్ధారించుకోవాలి.

## వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం మరో తీపికబురు

న్యూ ఢిల్లీ, జూన్ 18 (తీన్మార్ న్యూస్): వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం మరో తీపికబురు చెప్పింది. నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలైన కార్లు, జీపులు, వ్యాన్ల యజమానులకు సువర్ణావకాశం కల్పించింది. ఇక నుంచి కేవలం రూ.3 వేలు చెల్లిస్తే ఏడాదిలో దేశంలో ఎక్కడైనా ఏ టోల్ గేట్ల పరిధిలోనైనా 200 ట్రిప్పుల ప్రయాణం చేసేలా వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఆగస్టు 15 నుంచి దేశ వ్యాప్తంగా ఈ ఉత్తర్వులు అమల్లోకి రానున్నాయి. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై తాజాగా మంత్రి నితిన్ గడ్కరీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఇక హైవేలపై ప్రయాణం సులభతరం కానుందని అన్నారు. తాము రూ.3 వేలతో ధరతో FASTag-ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. 2025 ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలుల్లోకి రానుందని పేర్కొన్నారు. యానువల్ పాస్ ఒక సంవత్సరం అంటే 200 ట్రిప్‌లు ముగిసేంత వరకు చెల్లుబాటు అవుతుందని క్లారిటీ ఇచ్చారు. ఈ సౌలభ్యం కేవలం వాణిజ్యేతర ప్రైవేటు వాహనాలైన కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు. ఈ స్కీమ్ యాక్టివేషన్, రీన్యూవల్‌కు సంబంధించి త్వరలోనే ప్రత్యేక వెబ్‌సైట్ లింక్‌ను రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌తో పాటు NHAI, MoRTH అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచుతామని అన్నారు. యానువల్ పాస్ విధానంతో 60 కి.మీ. పరిధిలో ఉన్న టోల్ ప్లాజాలకు సంబంధించిన దీర్ఘకాల సమస్యలను పరిష్కారం అవుతాయని ఆకాంక్షించారు. అదేవిధంగా టోల్ చెల్లింపులు సులభతరం అవుతాయని అన్నారు. టోల్‌ప్లాజాల వద్ద వేచి ఉండే సమయాన్ని తగ్గించడం, వాహనాల రద్దీని తగ్గించడంతో లక్షలాది ప్రైవేటు వాహన యజమానులకు సుగమమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే తాము లక్ష్యంగా పెట్టుకున్నమని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స

మొదటి పేజీ తరువాయి

నితిన్ గడ్కరీ బుధవారం న్యూఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో, రోడ్డు భద్రతను ప్రోత్సహించడంలో క్షేత్రస్థాయి ప్రయత్నాలను మంత్రి ప్రశంసించారు. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద మరణాల రేటును అరికట్టాల్సిన తక్షణ అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కేంద్ర ప్రభుత్వానికి కీలకమైన ప్రాధాన్యత అని శ్రీ గడ్కరీ అన్నారు. అన్ని రాష్ట్రాలలో నగదు రహిత చికిత్స పథకం సజావుగా మరియు ప్రామాణికంగా అమలు అయ్యేలా చూసేందుకు వాటాదారుల మధ్య సమన్వయం అవసరమని మంత్రి నొక్కి చెప్పారు. 2020 స్టాక్‌హోమ్ డిక్లరేషన్‌లో పునరుద్ఘాటించినట్లుగా, 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం తగ్గించాలనే భారతదేశం యొక్క ప్రతిజ్ఞను సాధించడానికి ఈ చొరవ విజయం చాలా అవసరమని ఆయన అన్నారు.

## మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, జూన్ 18 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం కవిత జాతీయ మీడియా మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ అంశం తేలకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని చూస్తే ఊరుకోబోమని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాకే పంచాయితీ ఎన్నికలకు వెళ్లాలని, లేని పక్షంలో ఎన్నికలను అడ్డుకుంటామని కాంగ్రెస్ సర్కారుకు అల్టిమేటం జారీ చేశారు. ప్రతీ వార్డులో తాము వందల నామినేషన్లు వేస్తామని, బీసీ రిజర్వేషన్లకు సీఎం రేవంత్ రెడ్డి అనుమతి తీసుకొని వస్తేనే నామినేషన్ వేయనిస్తామని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో మండలిలో ఆమోదించి కేంద్రానికి పంపించామని, పార్లమెంటులో కేంద్రం దీనిని ఆమోదించకపోతే దేశవ్యాప్త నిరసనలకు దిగుతామని అన్నారు. ఎన్కౌంటర్లు అమానవీయ చర్యలు అని, ఈ ఆపరేషన్‌ను తమ పార్టీతో సహ తెలంగాణ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు తొలి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు.

## గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి



సీఎం ప్రభారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమేనన్నారు.

**డిజిటల్ సమాచారం భద్రంగా ఉండాలి.**

గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని సీఎం అన్నారు. నేడు, మన జీవితాలు పూర్తిగా డిజిటల్ మారాయి. మనం గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నాం. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్ గా మారాయి. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లు అని మనం మరింత అభివృద్ధి చెందుతామని అన్నారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్-సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగిస్తున్నందుకు నేను గర్విస్తున్నానన్నారు. ఈ కేంద్రం నైపుణ్య అభివృద్ధి పై దృష్టి పెట్టడం ఉపాధిని సృష్టించి దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. నైపుణ్యాల పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులుకు గమ్యస్థానంగా తెలంగాణ మారబోతున్నదని చెప్పారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు.

## సాగునీటి ప్రాజెక్టులపై రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం

హైదరాబాద్, జూన్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా కాళేశ్వరం వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చూపిస్తోందని, రైతుల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ కుట్రలకు పాల్పడుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు పార్టీ సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. ఈ పోరాటానికి బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ సారథ్యం వహిస్తారని, త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్తామని, ప్రజల గొంతుకగా నిలబడి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధమవుతున్నట్టు వెల్లడించారు.

## ఫోన్‌లు సమర్పించడం వ్యక్తిగత గోప్యతకు భంగం

మొదటి పేజీ తరువాయి

సమర్పించాలని కోరిన విషయం తెలిసిందే. దీనికి సమాధానంగా బుధవారం కేటీఆర్ ఏసీబీకి లేఖ రాస్తూ ఫోన్‌లు సమర్పించడం వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే చర్యగా అభివర్ణించారు. 2024లో తాను మొబైల్ ఫోన్‌లు మార్చానని, గతంలో వాడిన పాత ఫోన్‌లు తన దగ్గర అందుబాటులో లేవని స్పష్టం చేశారు. ఆయన తరపు న్యాయవాదులు, హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకిస్తూ, ప్రత్యేక కోర్టు ఆదేశం లేకుండా వ్యక్తిగత ఫోన్‌లు లేదా ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకునే అధికారం ఏసీబీకి లేదని వాదించారు. ఫార్ములా-ఈ రేసు సంబంధిత అధికారిక లావాదేవీలు బ్యాంకు ఖాతాల ద్వారా పారదర్శకంగా జరిగాయని, అవన్నీ ప్రభుత్వం దగ్గర ఉన్నాయని, ఇప్పటికే అవన్నీ ఏసీబీకి సమర్పించబడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ రేస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్రీడా ఈవెంట్‌కు సంబంధించినదని, వ్యక్తిగతంగా తనకు ఎలాంటి సంబంధం లేదని, అందువల్ల ఫోన్‌లు అడగడం అనవసరమని కేటీఆర్ అన్నారు. అయితే గత సోమవారం ఏసీబీ కార్యాలయంలో సుమారు ఏడు గంటలపాటు జరిగిన విచారణలో కేటీఆర్ తాను ఫోన్ తీసుకురాలేదని తెలపగా జూన్ 18లోపు సమర్పించాలని ఏసీబీ ఆదేశించింది. కాగా న్యాయవాదుల సలహా మేరకు, కేటీఆర్ ఫోన్ సమర్పించడానికి నిరాకరించారు.

## హైదరాబాద్ మెట్రో పనులకు కేంద్రం సహకార అంశంపై చర్చ

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాల స్థితి గురించి చర్చించారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అంశంపై చర్చ జరిగింది. మెట్రో ఫేజ్-2 కోసం తెలంగాణ ప్రభుత్వం పంపించిన డీపీఆర్ ఇటీవలే అందిందని ఖట్టర్ తెలిపారు. ఈ డీపీఆర్‌ను మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీపీఆర్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ఈ డీపీఆర్ రూపొందించి ఉంటారని ఖట్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాభివృద్ధికి కేంద్రం నిరంతరం సహకారం అందిస్తుందని ఆయన వెల్లడించారు.

## తొలి మహిళా కండక్టర్లను సన్మానించిన టీజీఎస్ ఆర్టీసీ



హైదరాబాద్, జూన్ 18 (తీన్మార్ న్యూస్): తొలి మహిళా కండక్టర్లను టీజీఎస్ ఆర్టీసీ సన్మానించింది. ఆర్టీసీలో తొలి మహిళా కండక్టర్లుగా విధుల్లో చేరి 28 ఏళ్ల ఉత్తమ సర్వీసును పూర్తి చేసుకున్న ముగ్గురిని యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో దిల్‌సుఖ్‌నగర్ డిపోనకు చెందిన శ్రీదేవి, అనిత, మెహిదిపట్నం డిపోకు చెందిన శారదను సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ సన్మానించారు. ఉన్నతాధికారులతో కలిసి వారికి ప్రశంశా పత్రాలు అందజేశారు. ఈ మేరకు ఎండీ వీసీ సజ్జనర్ సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజా రవాణా వ్యవస్థలో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తోన్న మహిళా కండక్టర్లను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్ అంతర్జాతీయ మహిళా దినత్సవం సందర్భంగా ఇటీవల న్యూఢిల్లీలో సత్కరించింది. అందులో టీజీఎస్‌ఆర్టీసీ నుంచి కండక్టర్లు శ్రీదేవి, అనిత, శారద ఉన్నారని సజ్జనర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీలో వారి సేవలను కొనియాడుతూ యాజమాన్యం సన్మానించిందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ ఈడీ మునిశేఖర్, సీపీఎం ఉషా దేవి, దిల్ సుఖ్ నగర్ డీఎం సమత, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ ప్రవేశాలపై ఈ నెల 21న అవగాహన కార్యక్రమం

హైదరాబాద్, జూన్ 18 (తీన్మార్ న్యూస్): టీజీఈఏపీసెట్-2025 రాసిన విద్యార్థులకు ఇంజనీరింగ్ అడ్మిషన్లు, కాలేజీల ఎంపిక, ఏయే కోర్సుల్లో ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయనే అంశాలపై ఈ నెల 21న జేఎన్టీయూహెచ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ ఉన్నత విద్యా మండలి (టీజీసీహెచ్‌ఈ), జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూహెచ్) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. టీజీ ఈఏపీసెట్-2025 విద్యార్థులకు, వారి తల్లిదండ్రుల కోసం ఇంజినీరింగ్ ప్రవేశాలపై 21న ఉదయం 10 గంటలకు కూకట్‌పల్లిలోని జేఎన్టీయూహెచ్ జవహర్‌లాల్ నెహ్రూ ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొ.టి.కిషన్‌కుమార్ రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రవేశాలు, బ్రాంచ్, కాలేజ్ ఎంపిక, కోర్ బ్రాంచ్‌ల ప్రాముఖ్యత, ఇంజినీరింగ్‌లోని వివిధ బ్రాంచ్‌ల ఉద్యోగ అవకాశాలు వంటి వివిధ అంశాలపై ప్రసంగించనున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఎక్కువ కోర్ సబ్జెక్టుల ప్రాధాన్యతలను వివరించనున్నారు. అకాడమిక్ నిపుణులు, ఇండస్ట్రీ నిపుణులు పలు ఉద్యోగ ఉపాధి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌లు ప్రొ.ఇ.పురుషోత్తం, ప్రొ.ఎస్.కె.మహమూద్, కార్యదర్శి ప్రొ.శ్రీరామ్ వెంకటేష్, జేఎన్టీయూహెచ్ రెక్టార్ ప్రొ.కె.విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.కె.వెంకటేశ్వర రావు, ప్రిన్సిపాల్ ప్రొ.జి.వి.నరసింహారెడ్డి, టీజీ ఈఏపీసెట్-2025 క్యాంప్ ఆఫీసర్ బి.శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు, పారిశ్రామిక నిపుణులు పాల్గొంటారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి https://lu.ma/TGEAPCET-2025-Awareness-Program-on-Engineering గూగుల్ ఫారం ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాపై సర్కార్ కీలక నిర్ణయం

హైదరాబాద్, జూన్ 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యల పరిష్కారం విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఫిర్యాదుల స్వీకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అందుబాటులోకి తీసుకువచ్చిన టోల్ ఫ్రీ నంబర్ లో మార్పులు చేసింది. మిషన్ భగీరథ విభాగం గ్రామీణ ప్రజల తాగునీటి సమస్య ఫిర్యాదులను నమోదు చేసుకొవడానికి ప్రస్తుతం ఉన్న 1800-599-4007 (11-అంకెల) టోల్ ఫ్రీ నంబర్ కు బదులుగా నాలుగు అంకెల 1916 (4-అంకెల) నంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అధికారులు ఈ మార్పులు చేశారు. ప్రజలకు సులువుగా గుర్తుండేలా ఈ నూతన నంబర్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నాలుగు అంకెల 1916 టోల్ ఫ్రీ నంబర్ తో ప్రజలు రాష్ట్రంలో ఎక్కడి నుండైనా తమ తాగునీటి సమస్య ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన కాల్ సెంటర్ ను హైదరాబాద్ మిషన్ భగీరథ హెడ్ ఆఫీస్ లో ఏర్పాటు చేసి 24/7 పని చేసేలా చర్యలు తీసుకుంది. అప్పటి నుంచి టోల్ ఫ్రీ ద్వారా వచ్చే ఫిర్యాదులను మిషన్ భగీరథ సిబ్బంది పరిష్కరిస్తున్నారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటిని కలిసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా, జూన్ 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందజేశారు. అదే విధంగా సచివాలయంలోని సిఎస్ ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## రిలయన్స్ స్మార్ట్ పాయింట్ పై వినియోగదారుడి పోరాటం

**పెద్ద కంపెనీనీ తలొగ్గించిన న్యాయ తీర్పు**

**రూ.2.62 ల అదనపు బిల్లుకు. రూ.10,000ల జరిమానా**




హన్మకొండ, జూన్ 18 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లాలో వినియోగదారుల హక్కులు గెలిచిన ఒక స్ఫూర్తిదాయక ఘటన వెలుగులోకి వచ్చింది. కె యూ క్రాస్ దగ్గర ఉన్నటువంటి ప్రముఖ రిటైల్ సంస్థ రిలయన్స్ స్మార్ట్ పాయింట్ అధిక ధరలు వసూలు చేస్తోందన్న ఆరోపణలపై, వినియోగదారుడు సోరుపాక అనిల్ కుమార్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార ఫోరమ్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. పూర్తి ఆధారాలతో విచారణ చేపట్టిన ఫోరమ్, సంస్థ వైఖరి నిబంధనలకు వ్యతిరేకమని తేల్చింది. పెప్సిడెంట్ టూత్‌పేస్ట్‌కి ప్రింటెడ్ ధర రూ.65 ఉండగా, బిల్లులో రూ.67.62 వసూలు చేసినట్లు రసీదు ఆధారంగా నిరూపితమైంది. విచారణలో సంస్థ పొరపాటు చేసినట్లు తేలడంతో, ఫోరమ్ రూ.10,000 జరిమానా విధించి, అదనంగా వసూలు చేసిన రూ.2.62ను కూడా తిరిగి చెల్లించాల్సిందిగా ఆదేశించింది. మొత్తంగా రూ.10,003ను సంస్థ వినియోగదారుడికి చెల్లించింది. ఈ తీర్పు వినియోగదారుల న్యాయ పరిరక్షణకు ఒక మైలురాయి. పెద్ద కంపెనీల ముందు సాధారణ వినియోగదారుడు న్యాయబద్ధంగా నిలబడి, సత్యంతో పోరాడితే విజయం సాధించవచ్చన్న స్పష్టమైన సందేశాన్ని ఇది ఇస్తోంది. ఈ సందర్భంలో వినియోగదారుడు సోరుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ, “ఇది నా వ్యక్తిగత గెలుపు కాదు. ఇది ప్రతి రూపాయిని విలువైనదిగా భావించే వినియోగదారుని గౌరవానికి నిలిచిన విజయం. న్యాయస్థానాలు మనకు భరోసా. సంస్థలు నిబంధనలు పాటించకపోతే భయపడకుండా ఫోరమ్‌లో ఫిర్యాదు చేయాలి. ప్రజలు తమ బిల్లులను పరిశీలించాలి, అవగాహన పెంచుకోవాలి” అన్నారు.

## ఆరోగ్య శాఖ సహకారంతో అవహగన కార్యక్రమం






ములుగు జిల్లా, జూన్ 18 (తీన్మార్ న్యూస్): స్టాప్ డయేరియా కాంపెయిన్ 2025 లో భాగంగా జూన్ 16 నుండి జులై 31 2025 వరకు అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సహకారంతో ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్, ITDA నందు అవహగన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి అంగన్వాడి కేంద్రం లో డయేరియా పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని మరియు 05 సం లోపు వున్నా పిల్లలు డయేరియా భారిన పడకుండా వుండే విధంగా ఎలాంటి జాగ్రతలు తిసుకుకోవలో చర్చించడం జరిగింది. అంగన్వాడి టీచర్లకు సహాయ సహకారాలు అందిచడానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ వారి చేత మహిళా స్వయం సహాయక బృందాలతో అందరికి మండల హెడ్ కోటర్స్ లో అవగాహనా కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ORS (ఓరల్ రి హైడ్రేషన్ సొల్యూషన్) మరియు జింక్ తాయారు చేసే విధానం మరియు ఉపయోగించే విధానము అంగన్వాడి టీచర్లకు వివరించడం జరిగింది, తదుపరి వచ్చే రోజుల్లో అంగన్వాడి కేంద్రాల్లో ORS (ఓరల్ రి హైడ్రేషన్ సొల్యూషన్) మరియు జింక్ అందు బాటు లో పెట్టి పిల్లలు డయేరియా భారిన పడకుండా చూసుకోవాలని డయేరియా భారిన పడినట్లయితే అంగన్వాడి కేంద్రాల చుట్టూ ప్రక్కల సూచి శుభ్రత పాటిస్తూ హ్యాండ్ వాష్ వంటి వివిధ వాటిపై అవహగన కల్పించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుమలత, DRDA APD చౌహాన్, CDPO ఏటూరునాగారం, ఇపీ ప్రేమలత, ICDS సూపర్ విజర్లు, ఆశ, ANM, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి ఫర్మామెన్స్ సూపర్

**ఆఫీసర్లు, డాక్టర్లు, స్టాఫ్‌కు అభినందనలు**

**పేషెంట్ల్స్ పట్ల మీ అంకిత భావానికి నా సెల్యూట్**

**జిల్లా కలెక్టర్ కే కాదు సామాన్యులకి అదే చికిత్స,సదుపాయాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 18 (తీన్మార్ న్యూస్): పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి నాకు గొప్ప సంతృప్తిని కలిగించింది. ప్రభుత్వాసుపత్రుల్లో ఈ తరహా మెయింటనెన్స్ ఉంటుందని ఊహించలేదు. చిన్న దవాఖాన అయినప్పటికీ, క్వాలిటీ ట్రీట్మెంట్ అందిస్తున్నారు. ఈ నెల 14న నా వైఫ్ డెలివరీ నిమిత్తం తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో కొనసాగుతున్న సీహెచ్ సీ (కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ ) కి వెళ్లాం. అక్కడి డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు టెస్టులు చేసి, నార్మల్ డెలివరీ చేశారు. రెండున్నర రోజుల పాటు అబ్జర్వేషన్ లో ఉంచారు. ఈ క్రమంలో ఓ సీనియర్ జర్నలిస్టుగా ఆసుపత్రి పనితీరును స్వయంగా పరిశీలించాను. శానిటేషన్ నుంచి స్టాఫ్ బిహేవియర్ వరకు సూపర్ గా ఉ న్నది. ప్రైవేట్, కార్పొరేట్ తరహా లోనే శానిటేషన్ స్టాఫ్ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తున్నారు. వాళ్ల పనితీరును సూపర్ వైజర్ సీరియస్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఎక్కడ అపరిశుభ్రంగా ఉన్నా, ఫోటోలు తీసి శానిటేషన్ స్టాఫ్ కు వార్నింగ్ ఇస్తున్నారు. ఓపీ కౌంటర్లు, వెయిటింగ్ రూమ్స్, వార్డులన్నీ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ఈ దవాఖానకు పేదలే అత్యధికంగా వస్తున్న నేపథ్యంలో వాళ్లకు అవగాహన, అర్థమయ్యే రీతిలో డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర స్టాఫ్‌చాలా పొలైట్ గా వివరించడం గొప్ప విషయం. రెండు రోజుల పాటు ఈ ఆసుపత్రిలో చాలా మంది పేషెంట్లతో నేను ప్రత్యక్షంగా మాట్లాడాను. వాళ్లంతా చాలా సంతోషంగా ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. కాన్పు అయి డిశ్చార్జ్ అయినా వారికి ఆసుపత్రి సిబ్బంది చొరవ తీసుకొని 102 వాహనం ద్వారా ఇంటికి పంపించడం అబ్బుర పరిచింది. ఇటీవలే జిల్లా కలెక్టర్ తన భార్యకి డెలివరీ చేపిస్తే, జిల్లా బాస్ కాబట్టి ఎక్కడైనా బాగా చూసుకుంటారు అని అనుకున్న కానీ అందరికీ ఒకే రకమైన వైద్యం, వైద్య సదుపాయాలు అందించడం చూసి ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యానికి, అధికారులకి సెల్యూట్ చేయాలనిపించింది. నా భార్యకు డెలివరీ చేసిన గైనకాలజిస్టు డాక్టర్ అనుష లక్ష్మీ, పీడియాట్రిషియన్ డాక్టర్ కోటేశ్వరావు, డాక్టర్ శ్రీకాంత్ ,మిడ్ వైఫ్ సుజాత, నర్సింగ్ ఆఫీసర్లు జ్యోతి, స్రవంతి లకు ధన్యవాదాలు. ఇక ఆసుపత్రి డెవలప్ పై నిత్యం ఫోకస్ పెడుతున్న డీసీహెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, సూపరింటెండెంట్ డాక్టర్ రాం ప్రసాద్, ఆర్ ఎంవో డాక్టర్ సోమరాజు దొరలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**ఇండ్ల కేటాయింపుల్లో అవినీతి అక్రమలను అరికట్టాలి**

**కౌలు రైతులకు వెంటనే రైతు భరోసా వర్తింపజేయాలి**

**సన్న వడ్లకు బోనస్ వెంటనే చెల్లించాలి**

**బడే నాగజ్యోతి నియోజకవర్గ ఇంచార్జి,మాజీ జడ్పీ చైర్పర్సన్**



తాడ్వాయి, జూన్ 18 (తీన్మార్ న్యూస్): జిల్లాలలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని బీరెల్లి గ్రామంలో అర్హులైన నీరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆమె మండిపడ్డారు. జిల్లాలలో అర్హులకు కాకుండా అనర్హులకు కట్టబెట్టారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు . అసలైన లబ్ధిదారులను జాబితాలో చేర్చకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డబ్బులు చెల్లించిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆమె తెలిపారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మభ్యపెడుతున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలల అయినా కూడా ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదని, కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. సన్న ధాన్యానికి ఇచ్చే 500 బోనస్ వెంటనే చెల్లించాలని రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు మంత్రి సీతక్క ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మాట ఇచ్చి తప్పడం కాంగ్రెస్ కి వెన్నతో పెట్టిన విద్యనే అని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు దుండగుల మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు, మహిళా మండల అధ్యక్షురాలు సామ నాగక్క,బీరెల్లి మాజీ సర్పంచ్ జాజా చంద్రం, గ్రామ కమిటీ అధ్యక్షులు దాయ రోషన్న, మాజీ మండల ఉపాధ్యక్షులు పెనక విశ్వనాథం, జిల్లా నాయకురాలు ఇరుప విజయ, సమన్వయ కమిటీ సభ్యులు జాడి బాబురావు, సీనియర్ నాయకులు మోరే నరసింగరావు, భాషని సురేష్, బెజ్జూరి శ్రీకాంత్,బాగే రాములు, లక్ష్మణ్,బీరెల్లి సోషల్ మీడియాగడదాసు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, జూన్ 18 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, 10 మండలాల అధికారులు, ఏ పి ఎం లు, పంచాయితి సెక్రటరీలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని గ్రామాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని, నిర్మాణ పనులలలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్దిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో ఇసుక అక్రమ రవాణా నిర్మూలించేందుకు టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాతో టోకెన్ల జారీ విధానంపై ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను మ్యాపింగ్ చేయాలని సూచించారు. లబ్ధిదారుని గృహ నిర్మాణ అవసరాన్ని బట్టి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఏఈలు ఇసుక టోకెన్ల జారీని చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, ఏ పి ఎం లు, సి సి లు, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## సాగుకు సమాయత్తం అవుతున్న అన్నదాతలు

**ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో ఆనందం**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 18 (తీన్మార్ న్యూస్): రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా విత్తనాల సేకరణకు ముందు రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 90,837 మంది రైతులకు 72,30,42,624 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పాత రైతులతో పాటు కొత్త రైతులకు కూడా రైతు భరోసా ను ఎలాంటి పరిమితులు విధించకుండా అందించాలని ప్రభుత్వం నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు ఈ నెల 20వ తేదీ వరకు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి రైతు భరోసా అందజేస్తామని ఆయన తెలిపారు. వానకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు

**జూన్ 18, 2025 నాటికి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వానకాలం – 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 282 గ్రామాల నుంచి 1,24,397 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్దిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 143,99,06,145 రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 114,50,67,074 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యారు. కాగా ఇప్పటి వరకు 90,837 మంది రైతులకు 72,30,42,624 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి. ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్**



జనగామ జిల్లా, జూన్ 18 (తీన్మార్ న్యూస్): జనగామ పట్టణంలోని కోర్టు వద్ద ఉన్న బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా విద్యాశాఖ, మండల విద్యాశాఖ రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం లింగాల గణపురం మండలం నేలపోగుల గ్రామపంచాయతీ లోని ప్రీ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి స్కూల్ కు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అదే స్కూల్ ఆవరణలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నందున విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, మండల విద్యాశాఖ అధికారి, రోడ్లు భవనాల శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, జూన్ 18 (తీన్మార్ న్యూస్): బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశం కలెక్టరేట్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్స్‌పై దృష్టి సారించాలన్నారు. ఇటుకల పరిశ్రమ, బీడి, చిన్నతరహా పరిశ్రమలు, దుకాణాలు తనిఖీచేసి బాల కార్మికులను గుర్తించాలన్నారు. హార్వెస్టింగ్ పనుల్లో తనిఖీ నిర్వహించాలని సూచించారు.

బాల కార్మికుల చట్టం, 1986, జేజే చట్టం మరియు భారతీయ న్యాయ సంహిత (BNS), 2023 కింద బాల కార్మికులను నియమించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బాల కార్మికుల నిర్మూలనకు కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. జిల్లాలో చైల్డ్‌లేబర్ విజిలెన్స్ గ్రూపును ఏర్పాటు చేయాలని సూచించారు. బడి బయట ఉన్న బాలలను గుర్తించటం, వీధి బాలలుగా, బాల కార్మికులుగా ఉన్న బాలలను రక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ నారాయణ స్వామి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, డీఈఓ జ్ఞానేశ్వర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**విద్య, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి,**



మహబూబాబాద్ జిల్లా, జూన్ 18 (తీన్మార్ న్యూస్): డిఎన్టిపిఎస్ రాజ్ మాన్సింగ్ తండా పెద్దవంగర మండల్, ఎంపీపీ ఎస్ హజారియా తండా మహబూబాబాద్ మండల్ పాఠశాలను 12 సంవత్సరాల తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ప్రోత్సాహంతో పునః ప్రారంభం చేయబడింది ఇట్టి కార్యక్రమం జరిగింది. జిల్లా పౌర సంబంధం శాఖ అధికారి రాజేంద్రప్రసాద్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందంతో మండల విద్యాధికారి బుద్ధారం శ్రీనివాస్, పెద్దవంగర మండలం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరి స్పెషలాఫీసర్ కళాధర్, అదే విధంగా జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, మహబూబాబాద్ మండలం ఎంయుఎస్ వెంకటేశ్వర్లు, ఏసీజీ మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మందుల శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంచాయతీ సెక్రటరీలు అంగన్వాడి వారు ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు అందరి సమక్షంలో అద్వితీయ రీతిలో ప్రారంభించబడ్డాయి. అదేవిధంగా పిఎం శ్రీఅవతాపురం పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు ఇప్పటినుండే పబ్లిక్ పరీక్షలు ఏ విధంగా సన్నద్ధం కావాలో ఏ రకమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి లిటిల్ టీచర్ లిటిల్ లీడర్ కాన్సెప్ట్ ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలో పాఠశాలకు తప్పనిసరిగా రోజు హాజరైతే ఏ రకమైన అనుకూల ఫలితాలు విద్యార్థులకు అభ్యసనలు లభిస్తాయి ఈ విద్యా సంవత్సరం ముగిసే లోపు విద్యార్థులు రాసే పరీక్షల ద్వారా వారి యొక్క ప్రజెంటేషన్ స్కిల్స్ అదేవిధంగా హ్యాండ్ రైటింగ్ అన్నింటిలో మార్పులు వచ్చి పరీక్షల పట్ల భయం పోయి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బాగా రాస్తారని ప్రోత్సహించడం జరిగింది.

# రైతుభరోసాపై మాట్లాడే అర్హత లేదు

- బీఆర్ఎస్ నాయకులకు మంత్రి తుమ్మల కౌంటర్
- వరుసగా నాలుగోరోజు రైతు ఖాతాల్లో నగదు జమ



హైదరాబాద్, జూన్ 18: రైతుభరోసా విషయంలో భారాస నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడూ సాగు కాలానికి ముందుగా ఇవ్వలేకపోయింది. ప్రతిసారి ఆలస్యంగా రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. కానీ తాము ప్రకటించిన మేరకు నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.6 వేలకు పెట్టుబడి సహాయం పెంచి రైతులకు అందజేస్తున్నాం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇవ్వాల్సిన యాసంగి సీజన్ సంబంధించిన రైతుబంధు నిధులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వదిలేస్తే.. మేం అధికారంలోకి రాగానే ఆ నిధులు కూడా చెల్లించాం. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.77,000 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తుమ్మల అన్నారు. రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు బుధవారం 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైత-ుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది. మరో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించి 6.33 లక్షల మంది రైతులు లబ్దిపొందుతున్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.5215.26 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసి 58.04 లక్షల మంది రైతులకు సాయం అందించినట్లైంది. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడో రోజు రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా 9 రోజుల్లో రైతుభరోసా సహాయం పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికైనా భారాస నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి. లేదంటే రైతాంగం ఎప్పటికీ క్షమించదు'అని మంత్రి తుమ్మల అన్నారు.

# సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

## పోలీసుల తీరుపై కేటీఆర్ ఆగ్రహం

## కరికె కుంటయ్య కుటుంబానికి పరామర్శ



**రాజన్న సిరిసిల్ల, జూన్ 18:** కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు మారాయని పోలీసుల తీరు మారాయని సిరిసిల్ల శాసనసభ్యుడు, మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆత్మహత్యకు పాల్పడిన మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకుడు కరికె కుంటయ్య మృతదేహానికి నివాళులు అర్పించి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోనే మీడియాతో ఆయన మాట్లాడుతూ..బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌కు వస్తే వారిపైనే కేసులు నమోదు చేయడం సరికాదని అన్నారు. కరికవేణి కుంటయ్య తమ పార్టీ కార్యకర్త అని, ఈ నెల 16న హైదరాబాద్‌లో తనను ఎసిబి అధికారులు పిలిచినప్పుడు ఆయన హైదరాబాద్ వచ్చి తనకు ధైర్యం చెప్పాడని తెలిపారు.ఆరోజు రాత్రికల్లా ఇంటికి తిరిగివచ్చిన తరువాత ఏమైందో గాని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందడంతో మంచి వైద్యం అందించాలని పార్టీ నేతలకు సూచించానని అన్నారు.విషం తాగిన కుంటయ్య కిడ్నీలు ఫెయిలయ్యాయని, దురదృష్టవశాత్తు మంచి కార్యకర్తను కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. లోపల తుఫాన్ వంటి బాధలను దాచుకుని ప్రజల కోసం పనిచేసిన కుంటయ్య తనకు అన్యాయం జరుగుతోందని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయిస్తే అతనిపైనే కేసు నమోదు చేయడం దారుణమని మండిపడ్డారు. పోలీసుల తీరుతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన కుంటయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. పోలీసులు సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం పోలీసుల తీరును అదుపులో పెట్టాలన్నారు. కుంటయ్య పెద్దకర్మ వరకు అయ్యే అన్ని ఖర్చులు పార్టీయే భరిస్తుందని అన్నారు. మృతుడి కుటుంబానికి అన్నిరకాలుగా తాము అండగా ఉంటామన్నారు. అతని ఇద్దరు పిల్లల చదువులు, పెళ్లిళ్లు అన్నీ పార్టీ చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, జడ్పి మాజీ ఛైర్మన్ తుల ఉమ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నా ఫోన్ ట్యాపింగ్ నిజం.. విచారణకు ఎక్కడికైనా వస్తా

## పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

**విశాఖపట్టణం, జూన్ 18:** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది పచ్చి నిజమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తన ఫోన్‌తో పాటు భర్త, దగ్గర వాళ్ల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. విశాఖపట్నం విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.'ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధరించారు. ఆనాడు ట్యాపింగ్ జరిగిన నా ఆడియో ఒకటి నాకే వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మన్నా వస్తా. తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ వేగవంతం చేయాలి. ఆనాడు జగన్, కేసీఆర్ మధ్య ఉన్న సంబంధం చూసి రక్త సంబంధం కూడా చిన్నబోయింది. ఫోన్ ట్యాపింగ్.. తెలంగాణలో నన్ను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఆ ఇద్దరు కలిసి వేసిన స్కెచ్. కేసీఆర్ కోసం జగన్ నన్ను తొక్కి పెట్టాలని చూశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలిస్తే మీరు ఏం చేశారు అని నన్ను అడగొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితులు వేరు. అప్పుడు జగన్, కేసీఆర్ చేసినవి అరాచకాలు. వీరి అరాచకాలతో పోలిస్తే ఫోన్ ట్యాపింగ్ చిన్నది. నేను జగన్‌కు తోడబుట్టిన చె÷-లలెల్ని. ఆ విషయం మరిచి నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు అని కుట్ర చేశారు. నా భవిష్యత్తును పాతిపెట్టాలని ఎన్నో చేశారు. నాకు మద్దతు పలికిన వాళ్లను బెదిరించారు. రాజకీయంగా నా వాళ్లు రానివ్వకుండా చేశారు. నేను తెలంగాణలో పార్టీ పెట్టడంలో జగన్‌కు ఏ సంబంధం లేదు. కేసీఆర్ కోసం నన్ను తొక్కి పెట్టాలని చూశారు. నా చుట్టూ పరిస్థితులను కష్టతరం చేశారు. నా ప్రతి పోరాటానికి అడ్డుపడ్డారు.' అని షర్మిల అన్నారు.

# రైతుల పక్షాన మరో పోరాటం

- కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతల తో కీలక సమావేశం
- రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్న బీఆర్ఎస్
- రైతుల కోసం ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయం



**హైదరాబాద్, జూన్ 18:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు. ఘూష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదాతలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్న నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# బనకచర్లతో వచ్చే నష్టమేమిటో

## ఉత్తమ్‌కు ఎంపీ అర్వింద్ సూటిప్రశ్న



**హైదరాబాద్, జూన్ 18 :** బనకచర్లతో తెలంగాణకు జరిగే అన్యాయమేంటో చెప్పమంటే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దగ్గర సమాధానం లేదని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. డైవర్షన్ రాజకీయాల కోసం ఆయన పవర్-పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా వినతిపత్రాలను స్వీకరించాం. అనేక మంది దివ్యాంగులు వచ్చి తమ సమస్యలు తెలిపారు. వారికి ఇచ్చిన హమీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. ప్రతి ప్లలెలో కాంగ్రెస్ ఇమేజ్ భూస్థాపితం అయింది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సగం కాంగ్రెస్.. సగం బీఆర్ఎస్. కేసీఆర్ డైరెక్షన్‌లో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు ఆయన చేస్తున్న పని పవర్ పాయింట్ ప్రజంటేషన్. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నాటకాలాడుతున్నారు. బీజేపీపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. నన్ను సిట్ పిలవలేదు. మహేశ్‌కుమార్ గౌడ్ ఫోన్ ఎందుకు ట్యాపింగ్ చేశారో అర్థం కావడం లేదు.. అని అర్వింద్ వ్యాఖ్యానించారు.

# గోశాలల నిర్మాణం ఆలోచన అద్భుతం

## గో సంరక్షణకు కమిటీ వేసి, నన్ను మెంబర్ చేయండి

## సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ సూచన



**హైదరాబాద్, జూన్ 18:** రాష్ట్ర ప్రభుత్వం కొత్త గోశాలలు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డికి భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవులు, దూడలు, ఎద్దులను కబేళాల్లో అక్రమంగా చంపుతున్నారని ఆరోపించారు. దీన్ని నివారించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరారు. 'మోడల్ గోశాలలు నిర్మించే నిర్ణయం చాలా మంచిదని అన్నారు. గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ ఏర్పాటు చేయండి. అందులో నన్ను కూడా సభ్యుడిగా నియమించండిని రాజాసింగ్ సిఎంకు సూచించారు. దేశంలోని ముఖ్యమంత్రులం దరిలో గోవులకు సేవ చేసే నిజమైన ముఖ్యమంత్రి ఎవరు అని అడిగితే గుర్తుకు వచ్చే రెండో పేరు మీదేని అన్నారు. . మొదటి పేరు యోగి ఆదిత్యనాథ్, రెండో పేరు రేవంత్ రెడ్డి. ఇలాంటి పనులు చేస్తే మీకు దేశంలో మంచి గుర్తింపు వస్తుంది. తెలంగాణలో గోవధను నిషేధించాలి' అని రాజాసింగ్ కోరారు. గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ తయారు చేయాలని, అందులో ఒక మెంబర్‌గా తనను కూడా ఉంచాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ పనులన్నీ ముఖ్యమంత్రి చేస్తే భారత దేశంలో ఒక మంచి గుర్తింపు దొరుకుతుందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. తెలంగాణలో గోవుల సంరక్షణకు ఎంత ఖర్చైనా ప్రభుత్వం వెనుకాడబోదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గోవుల సంరక్షణకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముగ్గురు అధికారులతో ఒక కమిటీని నియమించారు. గోవుల సంరక్షణ కోసం వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయాలని ఈ కమిటీని కోరారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఈ కమిటీలో ఉన్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశుసంవర్ధక శాఖ విశ్వవిద్యాలయం సమీపంలోని విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలన్నారు. వేములవాడలో కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనబర్చాలని సీఎం సూచించారు.

# గోదావరి వృథా జలాలను వాడుకోవాల్సిందే

## ఆనాడు కేసీఆర్ అభిప్రాయం కూడా ఇదే

## బనకచర్లకు తరలించలన్న ప్రతిపాదన సమ్మతం కాదు

## బీసీ రిజర్వేషన్ల కోసం 17న రైల్‌రోకో : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, జూన్ 18:** తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆమె, ముఖ్యమంత్రి చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపి, సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు నష్టం జరగదని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతుండగా, గోదావరి జలాలను తరలించేందుకు కేసీఆర్ అప్పుడు ఒప్పుకున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలనుకుం టున్నాను. కేసీఆర్ గోదావరి నీళ్లు సముద్రంలో వృథాగా పోకుండా వాడుకలోకి తేవాలని మాత్రమే అన్నాడు. కానీ, నదుల అనుసంధానం అంశానికి ఎప్పుడూ ఓకే చెప్పలేదు అని ఆమె వివరణ ఇచ్చారు. ఏపీ కోసం చంద్రబాబు పోరాటం చేస్తున్నారని చెబుతున్నారు. అలా అయితే మన సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? చంద్రబాబుతో రేవంత్‌కు ఉన్న లాలూచీ ఏమిటి? అని ప్రశ్నించారు. నల్లమల టైగర్ అంటూ కాదు, పని చేసి చూపించండి 'రేవంత్ రెడ్డి నల్లమల టైగర్ అంటూ చెప్పుకుంటున్నారు. అది నిజమే అయితే బొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలి. లేదంటే, మీరు కేవలం పేపర్ పులి అని ప్రజలకు తేటతెల్లం అవుతుంది,' అంటూ సెటైర్లు వేశారు. 'ఢిల్లీకి హాఫ్ సెంచరీ కొడుతున్నారు కానీ బీసీల కోసం అడగడంలేదు. బీసీ బిల్లు గురించి మోదీని అడగాలి,' అని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయం హక్కులు లభించేలా కేంద్రం వెంటనే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, జులై 17న రైలు రోకో నిర్వహిస్తామని ప్రకటించారు. ఢిల్లీకి వెళుతున్న సీఎం.. బీసీ బిల్లు పట్టుకుని తిరిగి హైదరాబాద్‌కు రావాలి అంటూ హెచ్చరించారు.



# ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని ఈ ధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమవుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అఇకారంలోకి వ చ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

# ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం తప్పదు


## జీ7 సదస్సులో ప్రధాని మోదీ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, జూన్ 18 :** ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘ-ర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# మావోలకు మరో ఎదురుదెబ్బ

- ఉత్తరాంధ్రలో ఎన్‌కౌంటర్
- రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి
- మృతుల్లో అరుణ, గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు
- రవిపై 25 లక్ష రివార్డు ప్రకటించిన ప్రభుత్వం
- ఎన్‌కౌంటర్‌తో గాజర్ల సొంతూరు వెలిశాలలో విషాదం

**వరంగల్, జూన్ 18:** ఉత్తరాంధ్రలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా వెళిశాలకు చెందిన గాజర్ల రవి మృతి చెందాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. గాజర్ల రవి మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు శోకసంద్రంలో మునిగారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న వారిలో వెలిశాలలోని గాజర్ల కుటుంబం ఒకటి. కుటుంబంలోని అందరు కూడా అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం వైపు అడుగులు వేశారు. గాజర్ల కుటుంబంలోని నలుగురు సోదరుల్లో ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. పెద్దవాడైన సమ్మయ్య సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసి హన్మకొండలో స్థిరపడ్డారు. ఆయనపై కూడా మావోయిస్ట్ సానుభూతిపరుడిగా ముద్రవేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మిగతా ముగ్గురు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరిలో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్.. 35 ఏళ్లకు పైగా మావోయిస్ట్ పార్టీలో పనిచేసి బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మరో సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కూడా అజ్ఞాతంలోనే ఉండి అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిశారు. పోరుబాట వీడి కొంతకాలం పాటు మీడియాలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ప్రయత్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతంలోనే ఉన్న మరొకరే గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్. నాలుగు దశాబ్దాల్లో అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ ఉమ్మడి ఆంధప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా గాజర్ల రవి అలియాస్ గణేశ్ ఉన్నారు. ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చల్లో పాల్గొన్నారు. శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు. ఎన్కౌంటర్ లో మృతిచెందిన గాజర్ల రవి అలియాస్ గణేశ్ పై 25 లక్షల రివార్డ్ ఉన్నది. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు.

# జమ్మూ కాశ్మీర్‌లో మూడో జోక్యం సహించం

- ట్రంప్‌కు స్పష్టం చేసిన మోదీ
- భారత విదేశాంగ కార్యదర్శి



**న్యూఢిల్లీ, జూన్ 18:** జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. జీ7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యూఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు జమ్మూ కశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోదీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోదీ గుర్తు చేసినట్లు వివరించారు. మంగళవారం రాత్రి మోదీతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారని చెప్పారు. ఆ క్రమంలో అపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధించిన అంశాలను ఆయనకు మోదీ సోదాహరణగా వివరించారన్నారు. క్రమంలో జమ్మూ కశ్మీర్ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌కు మోదీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్ మధ్య పలు దఫాలుగా చర్చలు జరిపి.. ఇరుదేశాల మధ్య యుద్దాన్ని తానే నిలువరించానంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు ప్రధాని మోదీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్ మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌లో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం విదితమే. ప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. అనంతరం పాక్ సైతం భారత్ భూభాగంలోని క్షిపణులు, డ్రోనులతో దాడులకు దిగింది. వీటిని భారత్ అడ్డుకున్న సంగతి తెలిసిందే.



# ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

## 3వేల పాస్‌తో 200 ట్రిప్పులు ఫ్రీ

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన

**న్యూఢిల్లీ, జూన్ 18:** ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు రీచార్జ్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ.3వేలు రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్ లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ప్లాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

# ఇరాన్ అనుమూలాలు లక్ష్యంగా దాడులు

## సెంట్రిఫ్యూజ్‌ల తయారీ కేంద్రంపై దాడి

**న్యూఢిల్లీ,జూన్ 18 :** ఇరాన్ అణుమూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది. ఇప్పటికే ఈ విషయం ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. ఇరాన్ నుంచి ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా.. దాని అణు కార్యక్రమాన్ని దెబ్బతీసేంతవరకు ఇజ్రాయెల్ ఆగేటట్లు లేదు. తాజాగా టెహ్రాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలక పరికరమైన సెంట్రిఫ్యూజ్‌ల తయారీకేంద్రంపై ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు దాడి చేశాయి. ఆ దేశ రాజధాని సమీపంలోని ఈ కేంద్రంపై దాదాపు 50 యుద్ధ విమానాలు ఏకకాలంలో విరుచుకుపడ్డట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దీంతోపాటు చాలా ఆయుధ తయారీ కేంద్రాలను కూడా ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే చేసిన వైమానిక దాడుల్లో ఇరాన్‌లోని అతిపెద్ద అణుకేంద్రమైన నతాంజ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ధ్రువీకరించింది. దీంతో ఆ సంస్థ ప్రాథమిక అంచనాలను సవరించిన్లటైంది. గతంలో ఈ సంస్థ అధిపతి గ్రోసి స్పందిస్తూ.. ఈ కేంద్రం అండర్‌గ్రౌండ్ నిర్మాణాలకు పెద్దగా నష్టం లేదని పేర్కొన్నారు. కానీ, ఆ తర్వాత అంచనాలను మార్చుకోవాల్సి వచ్చింది. ఉపగ్రహాల నుంచి సేకరించిన హైరిజల్యూషన్ చిత్రాలను విశ్లేషించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు.



# డిఎన్ఎ పరీక్షలతో మృతుల గుర్తింపు

## గుర్తించిన వారి మృతదేహాల అప్పగింత

**అహ్మదాబాద్ :** అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిరిండియా బోయింగ్ విమాన మృతుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. డిఎన్ఎ టెస్టుల ద్వారా గుర్తించిన వారి శరీరీ భాగాలను వారి కుటుంబాలకు అప్పగించారు. విపరీతమైన వేడిలో కాలిన శరీరాలను డెన్ఎ ద్వారా గుర్తించడం కష్టసాధ్యంగా మారినా చివరకు ప్రక్రియను ముగించారు. ప్రమాదం వాటిల్లిన ఐదు రోజుల తర్వాత 163 మృతదేహాల గుర్తింపు పక్రియ పూర్తయింది. దీనికోసం డీఎన్‌యే పరీక్షలపై ఆధారపడిన విషయం తెలిసిందే. 124 భౌతికకాయాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అందరూ, బయట మరో 29 మంది ఈ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎయిరిండియా పైలట్ సుమిత్ సభర్వాల్‌కు మంగవారం ముంబయిలో అంత్యక్రియలు నిర్వహించారు. 35 ఏళ్లుగా పనిచేస్తూ ఎంతోమందిని ఆయన తీర్చిదిద్దారని సహచరులు చెమర్చిన కళ్లతో గుర్తుచేసుకున్నారు. మృతిచెందిన సిబ్బందిలో మరికొందరి అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రమాదంపై విచారణ చేపట్టిన బృందం మూడు నెలల్లో నివేదిక సమర్పించనుందని పౌరవిమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. ఎయిరిండియా వద్దనున్న 34 బోయింగ్-787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో 12 వాటికి తనిఖీలు పూర్తయ్యాయని, వాటిలో ఎలాంటి లోపాలు బయటపడలేదని పుణెలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నెల 12న బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కుప్పకూలి, మంటలు చెలరేగడంతో.. అందులోని విద్యార్థులు భయాందోళనకు గురికావడంపై మరో వీడియోలో వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు విద్యార్థులు రెండు, మూడు అంతస్తుల్లోని బాల్కనీల నుంచి బెడ్‌షీట్లు, తాళ్ల సాయంతో కిందికి దూకడం అందులో కనిపించింది. భవనానికి ఒకవైపు భారీగా మంటలు చెలరేగగా.. మరోవైపు నుంచి వీరు కిందికి దూకుతున్నట్లు వీడియోలో ఉంది. ప్రమాద బాధితులకు అవసరమైన న్యాయసాయం అందించడానికి గుజరాత్ రాష్ట్ర న్యాయసేవల సంస్థ ముందుకు వచ్చింది. మానసిక చికిత్స అవసరమైనా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపింది.

# హనీమూన్ మర్డర్ కేసులో మరో బిగ్ ట్విస్ట్

## సంజయ్ వర్మ అనే వ్యక్తికి సోనమ్ 119 కాల్స్

**షిల్లాంగ్ :** హనీమూన్ మర్డర్ కేసులో మరో బిట్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఇప్పటి వరకు ఈ కేసులో లేని కొత్త పేరు తెరపైకి వచ్చింది. ఇటీవల మేఘాలయలో జరిగిన రాజా రఘువంశీ హత్య దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. భార్య సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహా ప్లాన్ చేసి, హత్య కోసం కిరాయి హంతకులను నియమించుకున్నారు. మేఘాలయ హనీమూన్‌కి వెళ్లిన సమయంలో భార్య సోనమ్ దగ్గర ఉండీ తన భర్త రాజాను హత్య చేయించింది. ఈ కేసుకు సంబంధించి పోలీసు దర్యాప్తులో సోనమ్ కాల్ డేటాను విశ్లేషించగా మరో పేరు బయటకు వచ్చింది. సంజయ్ వర్మ అనే వ్యక్తికి సోనమ్ మార్చి 1 నుంచి మార్చి 25 వరకు 119 కాల్స్ చేసినట్లు గుర్తించారు. ప్రస్తుతం, అతడి మొబైల్ నెంబర్ స్విచ్ ఆఫ్‌లో ఉంది. ఇద్దరి మధ్య జరిగిన ఈ ఫోన్ సంభాషణలపై ఇప్పుడు పోలీసులు దృష్టిసారించారు. మే 23న మేఘాలయాలోని తూర్పు ఖాసీ హిల్స్‌లో రాజాను హత్య చేశారు. వీ సావ్‌డాంగ్ జలపాతం సమీపంలోని లోయలో అతడి మృతదేహాన్ని జూన్ 2న గుర్తించారు. ఆ తర్వాత, జూన్ 08 సోనమ్ ఉత్తర్ ప్రదేశ్ ఘాజీపూర్ పోలీసుల ముందు లొంగిపోయింది. ఈ కేసులో రాజాను ముందుగా దావో అనే పిలిచే కత్తితో హత్య చేశారు. హత్య జరుగుతున్న సమయంలో సోనమ్ అక్కడే ఉందని, ఆమె భర్తపై దాడి తర్వాత అతను కేకలు వేయడంతో అక్కడి నుంచి పారిపోయిందని, ఆ తర్వాత మరికొన్ని కత్తి దాడుల తర్వాత రాజా రఘువంశీ చనిపోయినట్లు హంతకుల్లో ఒకరైె విశాల్ సింగ్ పోలీసులకు చెప్పాడు.

# ఇరాన్ అనుమూలాలు లక్ష్యంగా దాడులు

## సెంట్రిఫ్యూజ్‌ల తయారీ కేంద్రంపై ఫైటర్ జెట్లు దాడి

**న్యూఢిల్లీ :** ఇరాన్ అణుమూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది. ఇప్పటికే ఈ విషయం ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. ఇరాన్ నుంచి ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా.. దాని అణు కార్యక్రమాన్ని దెబ్బతీసేంతవరకు ఇజ్రాయెల్ ఆగేటట్లు లేదు. తాజాగా టెహ్రాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలక పరికరమైన సెంట్రిఫ్యూజ్‌ల తయారీకేంద్రంపై ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు దాడి చేశాయి. ఆ దేశ రాజధాని సమీపంలోని ఈ కేంద్రంపై దాదాపు 50 యుద్ధ విమానాలు ఏకకాలంలో విరుచుకుపడ్డట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దీంతోపాటు చాలా ఆయుధ తయారీ కేంద్రాలను కూడా ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అణుబాంబుల తయారీలో సెంట్రిఫ్యూజ్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. వాస్తవానికి అణుబాంబులో యురేనియం 238ను ప్రాసెస్ చేసి వెలికితీసిన యూరేనియం 235 మూలకాన్ని వినియోగిస్తారు. ఇందుకోసం సెంట్రిఫ్యూజ్ అనే పరికరాన్ని వాడతారు. యురేనియం 238 కొన్ని రసాయనిక చర్యలతో.. యురేనియం హెక్సాఎ÷-లోరైడ్ గ్యాస్‌గా మారుస్తారు. దీనిని సెంట్రిఫ్యూజులోకి పంపించి ప్రాసెస్ చేస్తారు. ఈ క్రమంలో అవి దాదాపు 50,000 ఆర్పీఎంకు పైబడిన వేగంతో తిరిగి భారంగా ఉండే యురేనియం 238కి దూరంగా చేరతాయి. ఇక యురేనియం 235 మూలకాలన్నీ మధ్యభాగానికి చేరతాయి. ఇలా పదేపదే చేసి అణుబాంబుకు యురేనియం సేకరిస్తారు. ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే చేసిన వైమానిక దాడుల్లో ఇరాన్‌లోని అతిపెద్ద అణుకేంద్రమైన నతాంజ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిన్న రాత్రి ధ్రువీకరించింది. దీంతో ఆ సంస్థ ప్రాథమిక అంచనాలను సవరించిన్లట్లైంది. గతంలో ఈ సంస్థ అధిపతి గ్రోసి స్పందిస్తూ.. ఈ కేంద్రం అండర్‌గ్రౌండ్ నిర్మాణాలకు పెద్దగా నష్టం లేదని పేర్కొన్నారు. కానీ, ఆ తర్వాత అంచనాలను మార్చుకోవాల్సి వచ్చింది. ఉపగ్రహాల నుంచి సేకరించిన హైరిజల్యూషన్ చిత్రాలను విశ్లేషించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు. న్యూక్లియర్ థ్రెట్ ఇనీషియేటివ్ కథనం ప్రకారం ఈ కేంద్రంలో సుమారు 50,000కు పైగా సెంట్రి ఫ్యూజ్‌లను అమర్చే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనిలో 14,000కు పైగా అమర్చారు. వాటిల్లో చాలావరకు ఈ దాడిలో దెబ్బతిని ఉండొచ్చని అంచనా.

# ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయింది



**రాష్ట్రంలో ఇప్పుడు రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది**

**రెంటపాళ్లలో నాగమల్లేశ్వర రావు కుటుంబానికి పరామర్శ**

**ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై జగన్ ఘాటు విమర్శలు**

**పల్నాడు :** ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయి.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని వైకాపా అధినేత జగన్ విమర్శించారు. అందుకు నిదర్శనం నాగమల్లేశ్వరావు ఘటనే అన్నారు. రెంటపాళ్ల నా పర్యటన అందుకు కారణం అన్నారు జగన్.. జిల్లా పర్యటనలో రెంటపాళ్ళ వెళ్లిన వైసీపీ అధినేత వైఎస్ జగన్న.. ఆత్మహత్య చేసుకున్న వైసీపీ నేత నాగమల్లేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న వైసీపీ నేత నాగమల్లేశ్వరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.. ఇక, నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యపై వివరిస్తూ.. రెంటపాళ్లలో నాగమల్లేశ్వరావు వైసీపీ నాయకుడు.. గ్రామ ఉప సర్పంచ్.. పోలింగ్ రోజునుంచి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేశారు. వారికి అనుకూలంగా వున్నవారికి పోస్టింగ్ ఇప్పించుకున్నారు.. 2024 జూన్ లో కౌంటింగ్ రోజున తప్పుడు ఆరోపణలు చేసి నాగమల్లేశ్వరావు ను స్టేషన్ కు తీసుకెళ్ళారు.. ఫలితాలు వచ్చాక నాగమల్లేశ్వరావును ఊర్లోకి రావడానికి వీల్లేదని సీఐ రాజేష్ చెప్పారు.. కాల్చి చంపుతామని బెదిరించారు.. జూన్ 5 వరకూ స్టేషన్ లో ఉంచి అవమానించారు, బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నాగమల్లేశ్వరావు గుంటూరులో ఉన్న సోదరుడు ఇంటికి వెళ్లాడు.. అక్కడనుంచి తండ్రి వెంకటేశ్వర్లుకు ఫోన్ చేశాడు.. తనను పోలీసులు ఏ విధంగా వేధించింది చెప్పారని వెల్లడించారు వైఎస్ జగన్.. తన కొడుకును కాపాడుకునేందుకు కొడుకును ఆసుపత్రిలో చేర్పించారు.. నాగమల్లేశ్వరావుకు భార్య, కూతురు ఉంది. ఇప్పుడు వారికి ఏం సమాధానం చెబుతారు చంద్రబాబు అంటూ సీఎంను నిలదీశారు.. కులప్రస్తావన తీసుకొచ్చి ఒకమనిషి చావుకునకారణమయ్యారు.. ఏడాదిగా కుటుంబం విషాదంలో ఉంది.. నాగమల్లేశ్వరావు ఇంటిపై రాళ్లతో దాడి చేసిన వారిపై ఏం చర్యలు తీసుకున్నారు..? నాగమల్లేశ్వరావు తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు.. పెదనెమలిపురికి చెందిన లక్ష్మీనారాయణ ప్రాణాలకోసం ఆసుపత్రిలో కొట్టుమిట్టాడు తున్నాడు.. సీఐ, ఎస్సై లక్ష్మీనారాయణ ను స్టేషన్ కు పిలిచి వేధించారని మండిపడ్డారు జగన్.. రెండు నెలల తర్వాత డీఎస్పీ పిలిపించారు.. మీరు చట్టం కాపాడడానికి ఉన్నారా? లేదా? అని నిదీశారు.. కమ్మ పుటుక పుట్టావా అని అవమానించారు.. దీంతో, లక్ష్మీనారాయణ పురుగుమందుతాగి సూసైడ్ వీడియో తీసుకున్నారు.. తన చావుకు ఎవరు కారణమో అంతా చెప్పేశాడు.. నాగమల్లేశ్వరావు విషయంలో, లక్ష్మీనారాయణ విషయంలో చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? కమ్మవారు మా పార్టీలో ఉండకూడదా? అని ప్రశ్నించారు.. వ్యతిరేకంగా మాట్లాడితే వెంటాడి వేధించి చివరకుబప్రాణాలు తీసుకునేలా చెస్తారు.. ఏం పాపం చేశారని వారి ప్రాణాలు బలితీసుకున్నారు చంద్రబాబు అంటూ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు

# పల్నాడు పర్యటనలో అపశృతి

**పోలీస్ ఆంక్షలు బేఖాతర్ చేసిన జగన్**

**కాన్వాయ్ ఢీకొని ఒకరు...సొమ్మసిల్లి మరొకరు మృతి**

**జగన్ తీరుపై సర్వత్రా విమర్శలు**



**పల్నాడు :** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. జగన్ పర్యటనలో అపశృతి చోటు చేసుకుని ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే జగన్ కాన్వాయ్ ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందగా.. ఇప్పుడు మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద ఆ పార్టీకి చెందిన కార్యకర్త సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు సత్తెనపల్లి కి చెందిన జయవర్ధన్ రెడ్డిగా గుర్తించారు. జయవర్ధన్ రెడ్డి సత్తెనపల్లిలో ఆటోమొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు. అయితే క్లాక్ టవర్ వద్ద జగన్ రెడ్డి రాకతో ఒత్తిడి పెరిగింది. ఈ సమయంలో అక్కడే ఉన్న జయవర్ధన్ ఊపిరి ఆడక కిందపోయాడు. జగన్ కాన్వాయ్ వెళ్లాక వ్యక్తి పడిపోయి ఉండటాన్ని గుర్తించి తోటి కార్యకర్తలు అతడిని ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. కాగా.. బుధవారం ఉదయం ఏటూకూరులో సింగయ్య అనే వృద్ధుడిని వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్ ఢీకొట్టింది. దీంతో అతడు మృతిచెందాడు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు భారీ కాన్వాయ్‌తో జగన్ బయలుదేరగా.. ఏటుకూరు బైపాస్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడు సింగయ్యను జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతడిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సింగయ్య మృతి చెందాడు. అయితే వృద్ధుడిని ఢీకొన్న తర్వాత కూడా జగన్, వైసీపీ నేతలు పట్టించుకోకుండా వెళ్లిపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. నిబంధనలకు విరుద్ధంగా వందలాది వాహనాలతో బలప్రదర్శన చేస్తూ జగన్ రెంటపాళ్ల వస్తుండగా.. ఇప్పటికి ఇద్దరు వ్యక్తులు మరణించారు. జగన్ తాడేపల్లి నుంచి సత్తెనపల్లి చేరుకుని రెంటపాళ్లకు వెళ్లకముందే ఇద్దరు చనిపోయిన ఘటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జగన్ పర్యటనలో వంద మందికి మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు చెప్పినప్పటికీ వందలాది వాహనాలతో, వేలాది మంది కార్యకర్తలతో తరలివచ్చి చావులకు కారణం అవడంపై సత్తెనపల్లితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ప్రజలు జగన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి హల్‌చల్

## బారికేడ్లు విసిరి..పోలీసులపై దురుసు ప్రవర్తన

## అంబటిని ఘాటుగా హెచ్చరించిన పోలీసులు



**పల్నాడు :** మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి రాంబాబు రెచ్చిపోయారు. రోడ్డుపై అడ్డంగా ఉన్న బారికేడ్‌లను విసిరిపడేశారు. అంతే కాకుండా, అడ్డుకోబోయిన పోలీసులపై కూడా దౌర్జన్యంగా ప్రవర్తించారు. దీంతో డీఎస్పీ నాగేశ్వరరావు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తాట తీస్తామని హెచ్చరించారు. పిచ్చి వేశాలు వేస్తే అరెస్ట్ చేస్తామన్నారు. బారికేడ్‌లు తొలగింపుపై మండిపడిన డీఎస్పీ అంబటిపై చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ అధినేత జగన్ పల్నాడు పర్యటనలో ఆందోళనకర పరిస్థితులు కనిపించాయి. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేశారు. అంతేకాకుండా, ఆర్టీసీ బస్సుపై దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి అంబటి హల్‌చల్ చేశారు. బారికేడ్లను ఎత్తివేసి వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి ర్యాలీ చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు. మాజీ మంత్రి, అతని సోదరుడు మురళి కలిసి రోడ్డుపై అడ్డంగా పెట్టి ఉన్న బారికేడ్‌లు విసిరిపడేశారు. వీరిని అడ్డుకోబోయిన పోలీసులపై అంబటి రాంబాబు దౌర్జన్యంగా ప్రవర్తించారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా ఏకంగా పోలీసులకే అంబటి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆపై అంబటి సోదరులు బారికేడ్‌లు తొలగించి వైసీపీ కార్యకర్తలను ముందుకు పంపించారు. కాగా.. జగన్ రెడ్డి పల్నాడు పర్యటన మొత్తం అరాచకాలు, దౌర్జన్యాలతో ముందుకు సాగుతోంది. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేసి అతడిని నెట్టివేయగా.. మరోవైపు ఆర్టీసీ బస్సుపై జెండా కర్రలతో దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి హల్‌చల్ చేశారు. బారికేడ్లను తోసివేసి.. ఆంక్షలు విధించిన పోలీసులపై దౌర్జన్యం చేస్తూ వైసీపీ కేడర్‌ను సత్తెనపల్లి వైపు వెళ్లేలా వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి భారీ ర్యాలీగా రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు. జగన్ పల్నాడులోకి ప్రవేశించాక.. ఆయనతో పాటు వచ్చిన కార్యకర్తలు, కేడర్ వాహనాలను పల్నాడు వద్ద బార్డర్‌లో బారికేడ్లు పెట్టి నిలిపివేశారు. అదే రోడ్డులో వస్తున్న అంబటి రాంబాబు, అతని సోదరుడు అంబటి మురళి.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారిద్దరినీ పంపిస్తామని పోలీసులు చెప్పినప్పటికీ బారికేడ్లను స్థానిక నేతలతో కలిసి సోదరులు ఇద్దరు బారికేడ్లను లాగిపడేస్తూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. నర్సరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావుకు పోలీసుల అంతు తేలుస్తాం అంటూ వార్నింగ్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం వైసీపీ చేపట్టిన వెన్నుపోటు దినోత్సవంలో కూడా పట్టాభిపురం సీఐపై కూడా అంబటి రాంబాబు ఇదే విధంగా దురుసుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. పోలీసుల పట్ల అంబటి రాంబాబు ప్రవర్తిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# నాలుగు రోజుల టెస్టులకి ఐసీసీ గ్రీన్ సిగ్నల్



నాలుగు రోజుల టెస్టులకు ఐసీసీ పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. అయితే ఇది 2025-27 ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ నుంచి కాకుండా 2027-29 డబ్ల్యూటీసీ నుంచి అమలవుతుందని తెలుస్తోంది. అయితే చిన్న దేశాలకు లబ్ధి చేకూర్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే పెద్ద దేశాలైన ఇండియా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మాత్రం ఎప్పటి మాదిరిగానే ఐదు రోజుల టెస్టులను ఆడేందుకు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. గతవారం జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్ సందర్భంగా నాలుగు రోజుల టెస్టులపై చర్చ జరగగా, దీనికి సూత్రప్రాయంగా ఐసీసీ చైర్మన్ జై షా అంగీకరించినట్లు సమాచారం. నిజానికి చాలాకాలంగా నాలుగు రోజుల టెస్టులపై చర్చ జరుగుతోంది. చాలా బోర్డులు దీనిపై ఐసీసీపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అయితే మరో రెండేళ్లలో నాలుగు రోజుల టెస్టులు సాకరమయ్యేందుకు అవకాశమున్నట్లు సమాచారం. నాలుగు రోజుల టెస్టుల ద్వారా చాలా తక్కువ సమయంలో ఎక్కువ టెస్టులు ఆడేందుకు చిన్న దేశాలకు ఉపయుక్తంగా ఉంటుందని ఐసీసీ భావిస్తోంది. నిజానికి పెద్ద దేశాలు మినహా చిన్న దేశాలు ఆడుతున్నప్పుడు, టెస్టులు మూడు, నాలుగు రోజుల్లోనే ముగిసి పోతున్నాయి. అలాగే ఆర్థికంగానూ ఐదు రోజుల పాటు టెస్టులను నిర్వహించడం కొన్ని చిన్న బోర్డులకు తలకు మించిన భారంగా మారుతోంది. అందుకే నాలుగు రోజుల టెస్టులకు డిమాండ్ చేశాయి. తాజా డబ్ల్యూటీసీ చాంపియన్ సౌతాఫ్రికా కూడా నాలుగు రోజుల టెస్టుల కోసం పట్టు పట్టినట్లు సమాచారం. ఇక 2017లోనే నాలుగు రోజుల టెస్టులను ప్రయోగాత్మకంగా ఆమోదం లభించింది. గతనెలలో జింబాబ్వేతో ఇంగ్లాండ్ నాలుగు రోజుల టెస్టు ఆడగా, 2019, 2023లో ఐర్లాండ్ తోనూ ఇంగ్లీష్ జట్టు నాలుగు రోజుల టెస్టులో తలపడింది. మరోవైపు నాలుగు రోజుల టెస్టులపై గతంలో కొన్ని విమర్శలు వచ్చాయి. భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఈ విధానానికి ససేమిరా అన్నాడు. టెస్టులు ఐదు రోజుల పాటు సాగాలని గళం విప్పాడు. ఇక 2025-27 ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ మంగళవారమే ప్రారంభమైంది. శ్రీలంక- బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టుతో ఈ సైకిల్ స్టార్ట్ అయింది. ఈ సైకిల్లో మొత్తం 27 టెస్టు సిరీస్ లు జరుగుతాయి. అందులో 17 సిరీస్ లు రెండు టెస్టులవి కాగా, మూడు టెస్టుల సిరీస్ లు ఆరున్నాయి. ఇక ఇంగ్లాండ్, ఇండియా, ఆస్ట్రేలియా మాత్రమే పరస్పరం ఐదు టెస్టుల సిరీస్ మ్యాచ్ లు ఆడుతున్నాయి. ఇక గతవారం జరిగిన 2023-25 డబ్ల్యూటీసీ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించిన సౌతాఫ్రికా 27 ఏళ్ల తర్వాత తొలి ఐసీసీ టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే.

# వన్డేల్లో కొత్త కెప్టెన్‌ను బీసీసీఐ నియమించే అవకాశం



రోహిత్ శర్మ ఇటీవల టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతకుముందు2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీం ఇండియా ఓటమి తర్వాత రోహిత్ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవడం ప్రతికూల ప్రభావం చూపనుంది. తాజాగా వన్డే క్రికెట్ నుంచి కూడా రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ వన్డే ఫార్మాట్లో రోహిత్ శర్మ కొనసాగినా కెప్టెన్సీ మార్పు జరిగే అవకాశం ఉందని ప్రచారం జోరందుకుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డురోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, యువ ఆటగాళ్లకు బాధ్యత అప్పగించే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ రోహిత్ శర్మ ఈ 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి రిటైర్ అయితే, వన్డేల్లో భారత జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారో చూడాలి. భారత వన్డే జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ కొనసాగుతున్నాడు. ఇటీవల టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఒకవేళ వన్డేల నుంచి రోహిత్ శర్మ రిటైర్ అయితే, పరిస్థితి ఏంటని పెద్ద ప్రశ్న తలెత్తవచ్చు. ఇటీవల శుభ్‌మాన్ గిల్‌ను భారత టెస్ట్ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. గిల్ పేరుతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్ పేర్లు వినిపించగా.. చివరికి హెడ్ కోచ్ గౌతం గంభీర్, సెలెక్టర్లు గిల్ వైపు మొగ్గుచూపారు. రోహిత్ శర్మ తర్వాత, వన్డేల్లో భారత జట్టు కెప్టెన్ రేసులో ఐదుగురు ఆటగాళ్ల పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వారు గిల్, హార్ధిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్. అయతే రాహుల్ కు పగ్గాలు ఇచ్చే అవకాశం తక్కువే. పాండ్యా తరచు గాయాలపాలవుతుంటాడు. గిల్, అయ్యర్, పంత్ మధ్య వన్డే కెప్టెన్సీ కోసం పోటీ ఎదు-రవుతుంది. టెస్టులకు ఎలాగూ కెప్టెన్ చేశారు కనుక శు భ్‌మన్ గిల్ వన్డేల్లోనూ సారథ్య బాధ్యతలు అందుకునే అవకాశాలు అధికంగా ఉన్నాయి. రిషబ్ పంత్, అయ్యర్‌ల నుంచి గిల్‌కు పోటీ ఎదురవ్వొచ్చు. ఒక్కో ఫార్మాట్ కు ఒక్కో కెప్టెన్ బదులుగా రోహిత్ ఉన్న సమయంలోనే కెప్టెన్సీ పగ్గాలు మరో ప్లేయర్‌కు దక్కడాన్ని కొట్టిపారేయలేం. వన్డేల్లో కెప్టెన్‌గా రేసులో అయ్యర్ పేరు కచ్చితంగా ఉంటుంది. ఐపీఎల్ గత 4 ఐపీఎల్ సీజన్లలో కెప్టెన్‌గా తానేంటో నిరూపించుకున్నాడు. బ్యాటర్‌గానూ సత్తా చాటుతున్నాడు. దేశవాలీలోనూ మ్యాచ్‌లాడి మరింత రాటుదేలాడు. గిల్, అయ్యర్‌లలో ఎవరికి పగ్గాలు అప్పగిస్తారో నని క్రికెట్ ప్రేమికులు అప్పుడే డిస్కషన్ మొదలుపెట్టారు. భారత జట్టుకు ప్రస్తుతం 3 ఫార్మాట్లలో ముగ్గురు వేర్వేరు కెప్టెన్లు ఉన్నారు. వన్డేల్లో రోహిత్ శర్మ, టెస్టుల్లో కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో భారత జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రోహిత్ శర్మ వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకు ఆడతాడని అతడి సన్నిహితులు చెబుతున్నారు. కానీ కెప్టెన్‌గా హిట్ మ్యాన్‌నే కొనసాగిస్తారని ఎవరూ గ్యారంటీ ఇవ్వలేరు.

## కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడు

### గిల్‌పై జోస్ బట్లర్ ప్రశంసల జల్లు



టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల నైపుణ్యాలు ఒక్కటైతే శు భ్‌మన్ గిల్ అని కొనియాడాడు. కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడని అభిప్రాయపడ్డాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్ట్‌ల సిరీస్ శు క్రవారం నుంచి ప్రారంభం కానుంది. అయి-ఎతే కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో మాట్లాడిన బట్లర్.. శు భ్‌మన్ గిల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. మాట్లాడేటప్పుడు అతను చాలా ప్రశాంతంగా కనిపిస్తాడు. కానీ మైదానంలో దూకుడుగా ఉంటాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కలిస్తే శుభ్‌మన్ గిల్ అనేది నా అభిప్రాయం. అతను ఈ ఇద్దరి దిగ్గజాల నుంచి ఎంతో నేర్చుకున్నాడు. కానీ చాలా వరకు తన ఆటపై సొంత ముద్ర వేసుకున్నాడు.టెస్ట్ క్రికెట్‌లో సారథ్యం వహించడం అంటే దేశంలో మూడో లేదా నాలుగో వ్యక్తికి దక్కే అత్యంత ప్రభావవంతమైన హోదా లాంటిది. శుభ్‌మన్ గిల్ క్రీజులో ఉన్నప్పుడు బ్యాటర్‌గా ఉండాలని కోరుకుంటాడు. ఆ తర్వాతే అతను తన కెప్టెన్సీపై ఫోకస్ పెడుతాడు. బ్యాటింగ్ సమయంలో ఎలాంటి ఒత్తిడి తీసుకోడు. రెండు పాత్రలకు న్యాయం చేయాలని ప్రయత్నిస్తాడు.ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ చూసి అవాక్కయ్యాను. వయసులో నా కంటే అతను 20 ఏళ్లు చిన్నవాడు. కానీ అతను తన బ్యాటింగ్‌తో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యానికి గురి చేశాడు. 35 బంతుల్లో సెంచరీ చేశాడు.'అని ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో స్టువర్ట్ బ్రాడ్ చెప్పుకొచ్చాడు.



## అనికేత్ వర్మ అద్భుత ప్రదర్శన

ఐపీఎల్ 2025వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (జట్టు కావ్య మారన్ సారథ్యంలో కొనుగోలు చేసిన యువ ఆటగాడు అనికేత్ వర్మ, మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్ 2025లో తన సత్తా చాటాడు. అయితే, అతని అద్భుతమైన బ్యాటింగ్‌కు వానదేవుడు అడ్డు తగిలాడు. పుణెలో జరుగుతున్న 2025లో ఈ సంఘటన జరిగింది. అనికేత్ వర్మ కేవలం 39 బంతుల్లోనే 91 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడి, తాను ఎందుకు ఇంతటి చర్చనీయాంశంగా మారాడో నిరూపించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అనికేత్ 7 బౌండరీలు, 7 భారీ సిక్సర్లు బాది, మైదానం నలుమూలలా పరుగులు పిండుకున్నాడు. అతని బ్యాటింగ్ దూకుడు చూస్తుంటే, సులభంగా సెంచరీ సాధించేలా కనిపించాడు. అనికేత్ వర్మ అద్భుతమైన బ్యాటింగ్‌తో అతని జట్టు భారీ స్కోరు దిశగా పయనిస్తున్న సమయంలో, వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. అనికేత్ శతకాన్ని మిస్ చేసుకోవడం, అతని అభిమానులతో పాటు క్రికెట్ ప్రేమికులందరికీ నిరాశను కలిగించింది. అయినప్పటికీ, అతని ఈ మెరుపు ఇన్నింగ్స్ అతని ప్రతిభను మరోసారి చాటి చెప్పింది.

## టెస్టు కెప్టెన్సీని నేనే వద్దనుకున్నా

### స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా




టీమ్‌ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ టెస్టులకు గుడ్ బై చెప్పడంతో జట్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రానే కెప్టెన్ అవుతాడని అందరూ భావించారు. అప్పటికే రోహిత్?కు డిప్యూటీగా ఉన్న బుమ్రాకు సెలక్టర్లు కెప్టెన్‌గా ప్రమోషన్ ఇవ్వడం పక్కా అనుకున్నారు. కానీ, యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ వైపు మొగ్గు చూపిన సెలక్షన్ కమిటీ అతడికి జట్టు పగ్గాలు అప్పగించింది. దీంతో సీనియర్ బుమ్రాను కాకుండా గిల్‌కు నాయకత్వ బాధ్యతలు ఇవ్వడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. దీనిపై బుమ్రా తాజాగా స్పందించాడు. టెస్టు కెప్టెన్సీని తానే వద్దనుకున్నట్లు బుమ్రా తెలిపాడు. ఈ విషయాన్ని బీసీసీఐకు ఐపీఎల్ సమయంలోనే చెప్పినట్లు పేర్కొన్నాడు. రీసెంట్‌గా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తీక్‌తో ఓ టీవీ కార్యక్రమంలో బుమ్రా మాట్లాడాడు. ఈ సందర్భంగా తాను టెస్టు కెప్టెన్సీని తిరస్కరించడానికి కారణాలు చెప్పాడు. వర్క్ లోడ్ కారణంగానే కెప్టెన్సీ వద్దనుకున్నానని చెప్పాడు. నాయకత్వం కన్నా బౌలింగ్‌కే ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నట్లు వివరించాడు. 'నా నిర్ణయం వెనుక పెద్ద పెద్ద కథలు లేవు. కాంట్రవర్సీలు కూడా లేవు. ఐపీఎల్ సమయంలో రోహిత్, విరాట్ రిటైర్ కాకముందే నేను బీసీసీఐతో మాట్లాడాను. ఇంగ్లాండ్‌తో 5మ్యాచ్‌ల సిరీస్‌లో నా వర్క్‌లోడ్ గురించి చర్చించా. నా వెన్ను పరిస్థితి గురించి సంబంధిత వ్యక్తులతోనూ మాట్లాడాను. సర్జన్‌ను కూడా సంప్రదించాను. వర్క్‌లోడ్ విషయంలో ఎంత తెలివిగా ఉండాలో వాళ్లెప్పుడూ చెబుతుంటారు. వాళ్లతో చర్చించిన అనంతరం కొంచెం తెలివిగా ఉ ఒడాలని నిర్ణయించుకున్నా. ఆ తర్వాత బీసీసీఐతో మాట్లాడా. కెప్టెన్సీ రేస్‌లో నన్ను పరిగణనలోకి తీసుకోవద్దని చెప్పేశా"బీసీసీఐ నాకు కెప్టెన్సీని బాధ్యతలు ఇవ్వాలని భావించింది. కానీ నేనే వద్దన్నాను. ఎందుకంటే, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లకు ఒకరు, రెండు మ్యాచ్‌లకు ఇంకొకరు కెప్టెన్‌గా ఉండడం కరెక్ట్? కాదు. నేను జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తా. కెప్టెన్‌గానే కాదు. ఆటగాడిగా కూడా జట్టుకు ఎంతో చేయగలను. కెప్టెన్సీ ఒక హోదా. కెప్టెన్సీ గొప్ప గౌరవం. బాగా కష్టపడడం వల్లే నాకు ఆ అవకాశం వచ్చింది. నేను ప్లేయర్?గా జట్టుకు ఎక్కువ సేవ చేయాలనుకుంటున్నా. అది బీసీసీఐ కూడా చెప్పా' అని బుమ్రా వివరించాడు. టెస్టుల్లో బుమ్రా ఇప్పటికి మూడు మ్యాచ్‌ల్లో జట్టును నడిపించాడు. 2022లో ఇంగ్లాండ్‌పై మ్యాచ్‌లో తొలిసారి కెప్టెన్సీ వహించాడు. మూడు మ్యాచ్‌ల్లో 1 టెస్టులో టీమ్‌ఇండియా నెగ్గింది. మరో రెండింట్లో ఓడింది.

## పేసర్ హర్షిత్ రాణాకు గోల్డెన్ ఛాన్స్

### భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ కు ఎంపిక



టీమ్‌ఇండియా యంగ్ పేసర్ హర్షిత్ రాణాకు గోల్డెన్ ఛాన్స్ దక్కింది. అతడు ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?లో తొలి మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. భారత్ జట్టులో అతడిని చేర్చుతున్నట్లు బీసీసీఐ తాజాగా వెల్లడించింది. ఈ మే-రకు ఓ పోస్ట్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. 'ఇంగ్లాండ్‌తో తొలి టెస్టు కోసం హర్షిత్ రానా టీమ్‌ఇండియాతో చేరనున్నాడు' అని ట్వీట్ చేసింది.అయితే ఇటీవల ఇండియా ఏ జట్టుకు ఎంపికైన హర్షిత్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లోనే ఉన్నాడు. అక్కడ ఇండియా ఏ తరఫున ఆడిన రాణాను బీసీసీఐ తిరిగి భారత్?కు పంపలేదు. అలాగే వర్క్ లోడ్ కారణంగా బుమ్రా ఆడని మ్యాచ్?ల్లో హర్షిత్ బరిలో దిగే ఛాన్స్ ఉ ంది. కాగా, హర్షిత్ గతేడాది ఆస్ట్రేలియా సిరీస్?లో టెస్టు అరంగేట్రం చేశాడు. కానీ ఆ సిరీస్‌లో పెద్దగా ప్రభావం చూపలేదు. 2 మ్యాచ్‌ల్లో నాలుగే వికెట్లు పడగొట్టాడు.

తొలి టెస్టుకు భారత జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా




## జూలై 25కు కింగ్‌డమ్

# లాక్ అయ్యిందా?

విజయ్ దేవరకొండ కెరీర్‌లో తెరకెక్కుతున్న అత్యంత కీలకమైన చిత్రం 'కింగ్‌డమ్'. తాజా సమాచారం ప్రకారం, 'కింగ్‌డమ్' సినిమా జూలై 25న, శుక్రవారం విడుదల కానుందని ఓ వార్త వైరల్ అవుతుంది. అధికారికంగా ఈ విషయంపై మేకర్స్ ప్రకటించనప్పటికీ, ఆ డేట్‌కే సినిమాను ప్లాన్ చేశారని ప్రచారం సాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. గతంలో లైగర్, ఫ్యామిలీ స్టార్ వంటి ఫ్లాప్స్ కారణంగా.. విజయ్ మార్కెట్ మీద చాలా ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో 'కింగ్‌డమ్' ద్వారా తన కెరీర్‌ను మళ్లీ పైకి తీసుకెళ్లాలన్న నమ్మకంతో విజయ్ అడుగులు వేస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి జెర్సీ వంటి హిట్‌ను అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు.విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది అత్యధిక బడ్జెట్ కలిగిన పాన్ ఇండియా చిత్రం. ఇక ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజయ్ లుక్ అన్నీ కలిసి సినిమాపై పాజిటివ్ బజ్ తెచ్చాయి. అయితే, టీజర్ తర్వాత ఎలాంటి ప్రమోషనల్ మెటీరియల్ విడుదల కాలేదు. పాటలు, ట్రైలర్ లేదా మీడియా ఈవెంట్లపై ఎటువంటి అప్‌డేట్లు లేకపోవడం కొన్ని అనుమానాలు మొదలయ్యాయి. సాధారణంగా ఇలాంటి భారీ చిత్రాలు విడుదలకు రెండు నెలల ముందే సాంగ్స్, ఈవెంట్లు మొదలవుతాయి. కానీ 'కింగ్‌డమ్' మేకర్స్ ఇప్పటికీ ప్రమోషనల్ కార్యక్రమాలపై మౌనమే పాటిస్తున్నారు. ఫ్యాన్స్ మాత్రం చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన కోసం ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తన కెరీర్‌ను మళ్లీ నిలబెట్టుకోవాలనుకునే విజయ్ దేవరకొండకు ఈ సినిమా ఎంతో ముఖ్యం. మరి ఏం జరుగుతుందో చూడాలి.




# ది రాజాసాబ్..

## ఓ ఎమోషనల్ స్టోరీ

### చిత్రకథపై దర్శకుడు మారుతి

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఫిల్మ్‌గా సిద్ధమవుతోంది. ఈ సినిమా కథను ఉద్దేశించి దర్శకుడు మారుతి జాతీయ మీడియాతో మాట్లాడారు. ఇదొక ఎమోషనల్ స్టోరీ అని చెప్పారు. ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారన్నారు. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ స్క్రీన్స్‌పై ఇప్పటివరకూ రాలేదన్నారు. 'ఇదొక ఎమోషనల్ ఫిల్మ్. ఎన్నో భావోద్వేగాలు ఇందులో ఉంటాయి. తాతయ్య, నానమ్మ, మనవడి కథను ఇందులో చూపించనున్నాం. స్క్రీన్‌పై చూసిన తర్వాత ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారు' అని మారుతి తెలిపారు.'హవేలి రాజ్‌మహల్' సెట్, వీఎఫ్‌ఎక్స్ వర్క్‌ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 'ప్రభాస్ చిత్రాలకు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, కథకు అనుగుణంగా భారీ సెట్స్ ఏర్పాటుచేశాం. వీఎఫ్‌ఎక్స్ విషయానికి వస్తే.. ప్రభాస్ సినిమాపై ప్రేక్షకుల్లో ఒక అంచనా ఉంటుంది. దానికి తగ్గట్టుగా వీఎఫ్‌ఎక్స్ వర్క్‌పై దృష్టిపెట్టాను. అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. నిర్మాణ సంస్థ కూడా బడ్జెట్ విషయంలో ఎక్కడా వెనుకాడలేదు. ప్రేక్షకులను మేము మోసం చేయాలనుకోవడం లేదు. వాస్తవికతకు వీఎఫ్‌ఎక్స్‌ను జోడించాలనేదే మా ఉద్దేశం. పూర్తిస్థాయిలో ఒక అబద్ధపు ప్రపంచాన్ని సృష్టించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు' అని ఆయన చెప్పారు. సినిమా కోసం ప్రభాస్ ఎంతో శ్రమించారన్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించేందుకు ఆయన అన్నివిధాలుగా కష్టపడుతుంటారని వివరించారు.డిసెంబర్ 5న పాన్ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలు. సంజయ్‌దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ విడుదలైంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 3 గంటల నిడివితో ఇది విడుదల కానుందని టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో మారుతి తెలిపారు. 'రాజాసాబ్' కోసం నిర్మించిన హవేలి రాజ్‌మహల్ సెట్‌ను టీమ్ ఇప్పటికే మీడియాకు చూపించింది. దాదాపు రూ.7 కోట్లకు పైగా ఖర్చుతో ప్రొడక్షన్ డిజైనర్ రాజీవన్ నిర్మించిన ఆ సెట్ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.




## కియారా కోసం యష్ త్యాగం

కేజీఎఫ్' సిరీస్ ద్వారా దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న కన్నడ స్టార్ యష్.. తన కొత్త ప్రాజెక్ట్ 'టాక్సిక్' కోసం మరింత ఆసక్తికరంగా ప్రిపేర్ అవుతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా, ఇప్పటికే యష్ బర్త్‌డే స్పెషల్‌గా విడుదలైన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది.ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ కూడా నటిస్తున్నారు. అయితే చిత్ర షూటింగ్ మొదలైన కొద్దికాలానికే కియారా గర్భవతిగా మారిన విషయం తెలిసిందే. అయితే గర్భవతిగా ఉన్న కియారాకు షూటింగ్ షెడ్యూల్ సులభంగా ఉండాలనే ఉద్దేశంతో, యష్ తన భాగమైన కొన్ని ముఖ్యమైన సన్నివేశాల షూటింగ్‌ను, బెంగళూరులో కాకుండా, ముంబైకి మార్చాలని నిర్ణయించారట. దీంతో ఆమెకు ప్రయాణ బాధ్యత తగ్గింది. ముంబైలోనే యష్, కియారాల మధ్య సన్నివేశాలను, త్వరగా షూట్ చేసి పూర్తి చేశారట. ఈ విషయం బయటకు వచ్చాక, యష్ సెన్సిటివిటీ, సహనభావం చూసిన ప్రేక్షకులు, అభిమానులు ఆయన పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నటీమణి ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, షూటిం గ్ లొకేషన్ మార్చడం నిజంగా అరుదైన విషయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.

## ధైర్యముంటే వేశ్యల దగ్గరకు వెళ్లి

# అలా చేయండి

### నటి ఎస్తేర్ నోరోన్హా కామెంట్స్

టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది నటి ఎస్తేర్ నోరోన్హా. సునీల్ నటించిన భీమవరం బుల్లోడు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. బబ్లీ గా ఉండే ఈ బ్యూటీ తన నటనతో పాటు అందంతోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. కాకపోతే ఆమె నటించిన సినిమాలు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోవడంతో హీరోయిన్ గా ఛాన్స్ లు తగ్గిపోయాయి. దాంతో ఫేడ్ అవుట్ అయ్యింది. ఇంతలోనే సింగర్ నోయల్ ను పెళ్లి చేసుకొని అభిమానులకు షాక్ ఇచ్చింది. సింగర్ నోయల్ ను ఈ అమ్మడు ప్రేమించి పెళ్లి చేసుకుంది. కానీ ఆ వివాహం ఎక్కువ రోజులు నిలవలేదు. ప్రస్తుతం ఎస్తేర్ నోరోన్హా సింగిల్ గా ఉంటుంది. నోయెల్‌తో విడిపోయిన తర్వాత ఈ బ్యూటీ చిన్న చిన్న సినిమాలు చేస్తూ అలరిస్తుంది. అలాగే అందాల ఆరబోతకు హద్దులు చెరిపేస్తూ రొమాంటిక్స్ సీన్స్ లోనూ నటించేందుకు సై అంటుంది. అలాగే 69 సంస్కార్ కాలనీ, రెక్కీ ఆమె సినిమాల్లో రొమాంటిక్స్ సీన్స్ లో ఈ బ్యూటీ రెచ్చిపోయి నటించింది. ఈ చిన్నదాని అందానికి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. తాజాగా ది వేకెంట్ హౌస్ అనే సినిమాకు దర్శకత్వంతో పాటు నిర్మాతగానూ వ్యవహరిస్తోంది. తాజాగా ఈ బ్యూటీ మాట్లాడుతూ.. సమాజంలో వేశ్యలను చాలా చులకనగా చూస్తుంటారు. వేశ్య వృత్తిలోకి ఎవరూ కావాలని రారు. ఆర్థిక పరిస్థితులు కారణంగా అలా మారుతారు. మగాళ్లు వేశ్యల దగ్గర వెళ్లి.. కోరికలు తీర్చుకోకుండా డబ్బులు ఇచ్చి వచ్చేయొచ్చుగా కానీ అలా చేయరు. వేశ్యలు సమాజంలో ఉన్నారు అంటే వారిని వాడుకునేవారు కూడా ఉన్నారని అర్థం.. మగాళ్లు వాళ్ల దగ్గరకు వెళ్లకపోతే వేశ్యలు ఉండేవారు కాదేమో.. ఈ వ్యవస్థను ప్రోత్సహించేది కూడా మగాళ్లే అంటూ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



## చిరును డ్రిల్ మాస్టర్ చేసిన అనిల్ రావిపూడి



అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ సినిమా రూపొందుతున్నది. సంక్రాంతికి వస్తున్నాం మూవీ తర్వాత అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి,సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి, కేథరీన్ మరియు నయనతార కాంబినేషన్‌లో ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరు స్కూల్ లో పిల్లలకు ఆటలు నేర్పించే డ్రిల్ మాస్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాలయ్యను కేర్ టేకర్ గా వెంకీ ని కాప్ రోల్ లో చూపించి మెప్పించిన ఈ యంగ్ డైరెక్టర్ ఇప్పుడు చిరును డ్రిల్ మాస్టర్ గా చూపిస్తున్నారు. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. అందుకు అనుగుణంగానే షూట్ ను చక చక ఫినిష్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు ? అనిల్ కాంబో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463